


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 87 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 7 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## గెలిస్తే ఈవీఎంలు మంచివి..ఓడితే ఫిర్యాదులా !



### బయటపడ్డ విపక్షాల డ్రామాలు..!!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గత నెలలో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విజయం అసలైన ప్రజాతీర్పు కాదని ఈవీఎంలను ట్యాంపర్ చేసి మోసంతో కూటమి గెలిచిందని విపక్షాలు తీవ్రమైన ఆరోపణలు చేశాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే జార?ండ్‌లో కూడా

మిగతా 2

## కాలిఫోర్నియా భయంకపితం !



**కాలిఫోర్నియా :** కాలిఫోర్నియాలో భూకంపం అమెరికాలోని కాలిఫోర్నియాలో పెన్ను భూకంపం సంభవించింది. దీని తీవ్రత స్కేల్ పై 7.0 రికార్డుగా అయింది. తీర ప్రాంత నగరం కావడం తీవ్రత అధికంగా ఉండటం వల్ల తొలుత సునామి హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఆ తర్వాత వాటిని ఉపసంహరించుకున్నారు. కాలిఫోర్నియా ఉత్తర ప్రాంతం తో పాటు సదరన్ ఒరేగాన్ తీర ప్రాంతం మొత్తం తోలుతా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి

మిగతా 2

## అడ్జెస్ట్ మెంట్ మహారాష్ట్ర



**ముంబై :** అనుకున్నదే నిజమైంది. అంచనాలకు తగ్గట్లే పరిణామాలు చోటు చేసుకున్నాయి. అధికారం చేతికి వచ్చే అవకాశం కించిత్ ఉన్నా.. అధికారాన్ని తమ చేతిలోకి తీసుకోవటానికి ఏమైనా చేసే అలవాటున్న మోడీషాలు.. అనుకున్నట్లే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ను సీఎం చేయటం తెలిసిందే. మహారాష్ట్రకు ముచ్చటగా

మిగతా 2

# పవన్ ఎఫెక్ట్ !

### ఏపీ సర్కార్ సిట్ ఏర్పాటు.. ఉత్తర్వులు జారీ..!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్ కనిపిస్తోంది. తాజాగా కాకినాడ పోర్టుకు వెల్లి రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్న పవన్ కళ్యాణ్.. తీవ్ర విమర్శలు చేశారు. కాకినాడ పోర్టు భద్రతతో పాటు రేషన్ బియ్యం అక్రమ రవాణానూ ప్రశ్నించారు. అక్కడ తనకు సహకరించని అధికారుల తీరుపైనా పవన్ తీవ్రంగా స్పందించారు. దీనిపై ప్రభుత్వం వరుసగా చర్యలకు దిగుతోంది. ఇప్పటికే కాకినాడ పోర్టుపై

మిగతా 2

## పురందేశ్వరికి బీజేపీ షాక్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

బీజేపీ రాష్ట్ర చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ పెద్దల నుంచి షాకింగ్ న్యూస్ వచ్చినట్టు పార్టీలో చర్చ సాగుతోంది. రెండు రీజన్లపై బీజేపీ పెద్దలు ఆమెను ప్రశ్నించారని తెలిసింది. కొన్నాళ్ల కిందట.. పురందేశ్వరికి వ్యతిరేకంగా ఓ వర్గం బీజేపీ నాయకులు కేంద్రం పెద్దలకు ఫిర్యాదులు చేశారు. అయితే.. అప్పట్లో నే దీనిపై చర్చ సాగినా.. పురందేశ్వరి పెద్దగా పట్టించుకోలేదు. కానీ, ఇప్పుడు కేంద్రం పెద్దలు .. ఈ విషయాలను ప్రస్తావించినట్టు సమాచారం. ప్రధానంగా పార్టీ సభ్యత్వాల విషయంలో పురందేశ్వరి జోక్యం నామమాత్రంగా ఉందనేది పార్టీ పెద్దలు

మిగతా 2

## ఏపీ పాలిటిక్స్‌లో ట్రిపుల్ ఆర్ దూకుడు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ రాజకీయాల్లో అత్యంత కీలకమైన, మాస్ ఫాలోయింగ్ ని కలిగి ఉన్న నేతల్లో ఉండి ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఒకరని చెప్పినా అతిశయోక్తి కాదనే చెప్పాలి. వైసీపీ టిక్కెట్ పై నరసాపురం ఎంపీగా పోటీ చేసి, తర్వాత జగన్ తో విభేదించి, నెట్టింట రచ్చబండ ఏర్పాటు చేసి, అప్పట్లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన క్రెడిట్ ని సంపాదించారు! ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో అదే స్థానం నుంచి కూటమిలో ఏదో ఒక పార్టీ టిక్కెట్ పై పోటీ చేసి గెలుస్తానని చెప్పారు ట్రిపుల్ ఆర్. అయితే.. ఆ అవకాశం లేకపోయినప్పటికీ చివరి నిమిషంలో ఉండి అసెంబ్లీ టిక్కెట్ టీడీపీ నుంచి దక్కడం.. అక్కడ ఆయన ఘన విజయం సాధించడం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీటీడీ బోర్డ్ ఛైర్మన్ పదవి వరించనుందనే

మిగతా 2




## నాలెడ్జ్ ఎకానమీకి విశాఖ

# ఫ్యూచర్ సిటీ

### విశాఖ కేంద్రంగా చంద్రబాబు కీలక ప్రకటన..!!

**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ కేంద్రంగా కీలక ప్రకటన చేసారు. నాలెడ్జ్ ఎకానమీకి విశాఖ పట్నం ఫ్యూచర్ సిటీగా నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. విశాఖ బెస్ట్ సిటీస్ లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తే ఉపాధి తో పాటుగా పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. నాలెడ్జ్, ఎకానమీలో యువత కీలకంగా మారారని పేర్కొన్న చంద్రబాబు.. ఏపీ

మిగతా 2



విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నేడు నగరంలోని వివిధ సదస్సులో పాల్గొంటున్నా ఆయన ముందుగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

## మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా ర్యాలీ

### పోస్టర్లు అంటించి, ర్యాలీ నిర్వహించిన ఆదివాసి యువజన సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం సభ్యులు





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి జిల్లా చింతూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో మావోయిస్టులు నవంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలకు వ్యతిరేకంగా, మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం మరియు గిరిజన అభ్యుదయ సంఘం లోనే గిరిజన యువకులు పోస్టర్లు అంటించారు. గిరిజనులకు ఉపయోగపడని మావోయిస్టుల వారోత్సవాలు వద్దు అని అలాగే అమాయక గిరిజనులను ఇన్ఫార్మర్ నెపంతో చంపుతున్నారు అని అందుకే వారోత్సవాలు వద్దు అంటూ నినాదాలు చేశారు బస్సులను దహనం చేసి మాకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారు, అందుకే వారోత్సవాలు వద్దు. రోడ్లు వేస్తున్న యంత్రాలు కాల్చి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పేల్చి మమ్మల్ని అభివృద్ధికి దూరంగా బ్రతకమంటున్నారు, అందుకే వారోత్సవాలు వద్దు. మావోయిస్టులారా మీరు ఎక్కడ

మిగతా 2





## సీమరాజాకు లోకేష్ ప్రోత్సాహం

### అంబటి రాంబాబు ఘాటు విమర్శలు!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**ఏపీలో టీడీపీ, వైసీపీ ల మధ్య రెగ్యులర్ గా ట్విట్టర్ వార్ జరుగుతూనే ఉంటుందనే చర్చ నడుస్తుంటుంది. ఒక రిపై ఒకరు తీవ్ర స్థాయిలో ఫోటోలు మార్ఫింగ్

మిగతా 2

### ధ్రువ తార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా

## ఘన నివాళులు

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం డిసెంబర్ 6: రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ, సమ్మేళతమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమిం చారని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రభుత్వ విధివిధా నాలు, రాజ్యాంగ సభల రూపకల్పనతో పాటు పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారన్నారు. విభిన్న మతాలు రకరకాల ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి

మిగతా 2

### ఘనంగా డాక్టర్ బి.ఆర్

## అంబేద్కర్ వర్ధంతి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 68 వర్ధంతి ఘనంగా

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## నిగ్గు తేల్చిన నివేదిక

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకున్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును సోదాహరణంగా ఈ నివేదిక వివరించింది. అన్నదాతలే ఈసురోమంటుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ



వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## గెలిస్తే ఈవీఎంలు మంచివి

ఎన్నికలు జరిగాయి. అక్కడ జేఎంఎం-కాంగ్రెస్ కూటమి గెలిచింది. అలాంటప్పుడు అక్కడ ఈవీఎంలు ట్యాంపరింగ్ చేసి గెలిచారని భావించాలా అని సామాన్య ఓటరు ప్రశ్నిస్తున్నారు. గెలిస్తే విజయం తమ ఖాతాలో ఓడితే నింద ఈవీఎంలపై వేయడం విపక్షాలకు పరిపాటిగా మారిందనే విమర్శలొస్తున్నాయి. ఇక మల్షిరాస్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మర్కద్వాడి గ్రామంలో స్థానికులు నిబంధనలకు విరుద్ధంగా బ్యాలట్ పేపర్లతో తిరిగి పోలింగ్ నిర్వహించే ప్రయత్నం చేశారు. అయితే ఈ ప్రయత్నాన్ని అధికారులు అడ్డుకున్నారు. మల్షిరాస్ అసెంబ్లీ నియోజకవర్గంలో శరద్ పవార్ వర్గం ఎన్సీపీ నేత ఉత్తమ్ రావ్ జాన్కర్ బీజేపీ అభ్యర్థి రామ్ సత్పుతే పై 13వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే మర్కద్వాడి గ్రామంలో బీజేపీ అభ్యర్థి రామ్ సత్పుతేకు మెజార్టీ వచ్చింది. దీంతో రావ్ జాన్కర్ మద్దతుదారులు రీపోలింగ్ నిర్వహించాలని నిబంధనలకు విరుద్ధంగా పిలుపునిచ్చారు. ఇక రీపోలింగ్ నిర్వహించాలని పట్టుబట్టడంతో స్థానిక ఎన్నికల అధికారి అది అక్రమం అని ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంటూ అనుమతించలేదు. "సీఎంను చెయ్యకపోతే- షిండే పెట్టిన 5 డిమాండ్లు ఇవే: ఎంతటోడైనా తలొంచాల్సిందే !!" ఈవీఎంలు తీసుకొచ్చింది కాంగ్రెస్సే: అసలు ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించాలన్న ఆలోచన తీసుకొచ్చి అమలు చేసిందే కాంగ్రెస్. ఒకప్పుడు కాంగ్రెస్‌కు వరంలా కనిపించిన ఈవీఎంలు నేడు శాపంగా మారాయి. లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అగాఢీ అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు కూడా ఇదే ఈవీఎంలనే వినియోగించారన్న సంగతి కాంగ్రెస్ మరువకూడదని గ్రామస్తుడు జయేష్ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని వీరు అపహాస్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే ఈవీఎంలు వచ్చాయన్న సంగతి గుర్తెరగాలని అన్నారు. మరకద్వాడీ గ్రామంలో ఓటరుకు బాగా తెలుసు "ఎంతటోళ్లయినా శిరస్సు వంచాల్సిందే: ఆ ఛరిష్మా అలాంటిది- అదే హైలైట్" మరకద్వాడీలో గ్రౌండ్ రిపోర్ట్ పూర్తిగా భిన్నంగా ఉంది. బీజేపీ నేత రామ్ సత్పుతే ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోయినప్పటికీ మరకద్వాడీ గ్రామం విషయానికొస్తే ఇక్కడ గెలిచారు. ఆయన గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఆయనకు మెజార్టీ తెచ్చిపెట్టాయని కౌశల్ అనే స్థానిక గ్రామస్తుడు చెప్పారు.

## కాలిఫోర్నియా భయంకపితం !

ఈ రెండు ప్రాంతాల్లో కూడా దాదాపు 4.7 మిలియన్ల మంది నివసిస్తున్నారు. అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 10:44 నిమిషాల సమయం భూమి ప్రకంపించింది. 'కాలిఫోర్నియా సమీపంలోని హంబోల్ట్ కౌంటీ పరిధిలోని ఓ చిన్న టౌన్ ఫెర్నాడేల్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యూఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. ఉపరితలం నుంచి సుమారు తొమ్మిది కిలోమీటర్ల లోతున ఫలకాల్లో చోటు చేసుకున్న పెను కదలికల వల్ల భూకంపం సంభవించినట్లు యూఎస్‌జీఎస్ పేర్కొంది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7గా రికార్డయిన వెంటనే హొనొలులులోని నేషనల్ సునామీ సెంటర్ అధికారులు అప్రమత్తం అయ్యారు. సునామీ హెచ్చరికలను జారీ చేశారు. సునామీ సంభవించే పరిస్థితులు కనిపించకపోవడంతో వాటిని ఉపసంహరించుకున్నారు. భూకంప తీవ్రత కాలిఫోర్నియా బే ఏరియాపై పడింది.

## అడ్జెస్ట్ మెంట్ మహారాష్ట్ర

మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయటంతో పది రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్ కు తెర పడినట్లైంది. గతంలో రెండుసార్లు సీఎంగా వ్యవహరించిన దేవేంద్ర తొలిసారి ఐదేళ్లు.. రెండోసారి ఐదు రోజుల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. మూడోసారి సీఎం అయిన ఆయన.. ఈసారి ఎంత కాలం ముఖ్యమంత్రిగా ఉంటారో చూడాలి. ఇక.. సీఎంగా దేవేంద్ర.. డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే.. అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్నిచూస్తే మాత్రం అడ్జెస్టు మెంట్ కు కేరాఫ్ అడ్రస్ గా అక్కడి నేతలు నిలుస్తారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన దేవేంద్ర ఫడ్నవీస్.. కాలం కలిసి రాని కాలంలో డిప్యూటీ సీఎంగా వ్యవహరించటం.. ఏక్ నాథ షిండే సీఎంగా ఉన్నప్పుడు సర్దుకుపోవటం కనిపిస్తుంది. అనూహ్యంగా ముఖ్యమంత్రి పదవిని సొంతం చేసుకోవటంతో పాటు.. తన పాలనపై ప్రజలను తీర్పు కోరుతూ ఎన్నికల బరిలోకి దిగి.. విజయం సాధించటం ద్వారా ఏక్ నాథ్ షిండే సంచలనాన్ని క్రియేట్ చేశారని చెప్పాలి. అయినప్పటికి బీజేపీ బలాన్ని గుర్తించటం.. అందుకు అనుగుణంగా జరిగే అధికార బదిలీ వేళలో మనసుకు నచ్చని పరిణామాలు చోటు చేసుకుంటున్నప్పటికి సర్దుకొని.. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టటం చూస్తే.. మహారాష్ట్ర రాజకీయ నేతల్లో ఉన్న సర్దుబాటుగుణం తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా కనిపించదు. ఒకసారి ముఖ్యమంత్రి అయితే.. అంతకు తక్కువ పదవులకు ససేమిరా అనటం కనిపిస్తుంది.

## పురందేశ్వరికి బీజేపీ పెద్దల షాక్!

చర్చిస్తున్నారు. ప్రస్తుతం కూటమి పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన దరిమిలా.. టీడీపీ, జనసేన పార్టీల సభ్యత్వాలతో పోలుస్తూ.. బీజేపీకి ఎందుకు ఊపు తీసుకురాలేక పోతున్నారని.. కేంద్ర మంత్రి ప్రస్తుతం బీజేపీ జాతీయ సారథిగా ఉన్న నడ్డా ప్రశ్నించినట్టు సమాచారం. రాష్ట్రంలో టీడీపీ గతంలో ఎన్నడూ లేని విధంగా 54 లక్షల సభ్యత్వాలను నమోదు చేసింది. అదేవిధంగా జనసేన కూడా.. రూ.500లకు సభ్యత్వం ఇస్తున్నా.. అనేక మంది పార్టీలో చేరారు. ఈ రెండు విషయాలను కంపేర్ చేస్తే.. 2 లక్షల మందితో కూడా బీజేపీ సభ్యత్వం చేయించలేక పోవడం.. పురందే శ్వరికి మైనస్ అయింది. ఆమె గతంలో రెండు సార్లు విన్నవించినప్పుడు.. రెండు సార్లూ సభ్యత్వాలకు సమయం పెంచారు. కానీ, ఆమె నేరుగా సభ్యత్వాల విషయంలో జోక్యం చేసుకోలేక పోయారు. తన సొంత పనులపైనే ఎక్కువగా దృష్టి పెట్టారు. దీంతో సభ్యత్వాల నమోదు మందగించింది. ఈ విషయాన్నిసీరియస్‌గా తీసుకున్న బీజేపీ పెద్దలు.. పురందేశ్వరిని ప్రశ్నించారు. ఈ సమయంలోనే గతంలో పార్టీ నాయకులు చేసిన ఫిర్యాదుల విషయాన్ని కూడా ప్రస్తావించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఫ్యూచర్ సిటీ

నాలెడ్జ్ హబ్‌గా మారుతుందని వెల్లడించారు. విశాఖలో జరుగుతున్న డీప్ టెక్నాలజీ సదస్సు-2024 ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీ వినియోగం పైన కీలక అంశాలు ప్రస్తావించారు. విజన్ -2047 లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని వివరించారు. మన జీవితంలో సాంకేతికత అనేది ఒక భాగంగా మారిందని సీఎం వ్యాఖ్యానించారు. సాంకేతికతలో అనేక నూతన మార్పులు వచ్చాయని వివరించారు. విశాఖ గురించి చంద్రబాబు ప్రతేకంగా ప్రస్తావించారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని చెప్పుకొచ్చారు. తొలి సారి సీఎం అయిన తరువాత హైదరాబాద్ లో నాడు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఐటీకి డెస్టినేషన్ గా మార్చామని చెప్పారు. డీప్ టెక్నాలజీ సరికొత్త ఆవిష్కరణ పైన ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఈ టెక్నాలజీని అందుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం ఏఐ ఆధారిత సేవలకు ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. ఏపీని నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దే క్రమంలో అమరావతి కేంద్రంగా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం 4పీ విధానంలో ముందుకు వెళ్తున్నామని వివరించారు. టూరిజం సెక్టార్ లోనూ కొత్త విధానాలు తెచ్చేలా ప్రణాళిక లు సిద్ధం అవుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు.

**డీప్ టెక్ సదస్సులో ఏడు ఎంవోయూలు :** విశాఖ వేదికగా శుక్రవారం జరిగిన డీప్ టెక్ సదస్సులో జి.ఎఫ్.ఎస్.టి.(గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్)కు వివిధ కంపెనీల మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి. విద్య, వైద్య రంగాల్లో టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ స్టడీస్, మహిళా సాధికారత తదితర అంశాలపై జి.ఎఫ్.ఎస్.టి.తో సమగ్ర, జీఎస్సార్, ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్, జర్మన్ వర్శిటీ ఒప్పందాలు చేసుకోగా, గేమ్ కంపెనీ రెండు ఎంవోయూలు చేసుకుంది. అలాగే సీఎంఎస్ కంపెనీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఎంవోయూలకు సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు.

## పవన్ ఎఫెక్ట్ !

సీఐడీ దర్యాప్తుకు ఆదేశించిన ప్రభుత్వం .. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిపోతున్న నేపథ్యంలో పోలీసులు, ఇతర శాఖలు ఇప్పటికే పలు కేసులు నమోదు చేశాయి. వీటిని ఉమ్మడిగా దర్యాప్తు చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఓ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లాల్లో రేషన్ బియ్యంపై నమోదైన కేసుల్ని దర్యాప్తు చేసేందుకు ఈ సిట్ పనిచేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే 13 కేసుల వివరాలను కూడా జీవోలో ఇచ్చారు. విదేశాలకు అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యంపై పౌర సమాజంతో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి తరచుగా వస్తున్న ఫిర్యాదుల మేరకు ఈ సిట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. వీటిపై ఇప్పటికే వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన 13 కేసుల దర్యాప్తు కోసం ఆరుగురు పోలీసు అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. ఇందులో సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్, సీఐడీ ఎస్పీ ఉమా మహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్, బాలసుందర రావు, గోవిందరావు, రత్తయ్య ఉన్నారు. ఈ సిట్ ను అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. 15 రోజుల్లో ఈ సిట్ తమ నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలన్నారు.

జాతీయ స్థాయికి ప్రమోషన్ ..!

2019 ఎన్నికల్లో దారుణ పరాజయం తర్వాత రూటు మార్చిన పవన్ కళ్యాణ్ అంతవరకూ తిట్టిన బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. ఎన్నికలతో సంబంధం లేకపోయినా అప్పట్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవాలన్న పవన్ నిర్ణయం అందరికీ చిత్రంగానే అనిపించింది. అయినా బీజేపీతో అంతగా అంటకాగలేదు. దూరంగానే ఉంటూ వచ్చారు. కానీ 2023లో చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆయనకు మద్దతు ప్రకటించి వచ్చిన పవన్ ఆ తర్వాత బీజేపీతో రెగ్యులర్ గా టచ్ లో ఉంటూ ఏపీలో ఎన్డీయే కూటమిని ఏర్పాటు చేశారు. అలాగే ఎన్నికలకు వెళ్లి జనసేనతో పాటు కూట మినీ గెలిపించారు. ఆ తర్వాత డిప్యూటీ సీఎం కూడా అయ్యారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో తమిళనాడు, కర్నాటక కూడా వెళ్లి ప్రచారం చేసి వచ్చారు పవన్ కళ్యాణ్. తెలుగు వారు నివసిస్తున్న ప్రాంతాలు ఉంటే చాలు పవన్ కళ్యాణ్ ను తప్పనిసరిగా అక్కడ వాడుకోవాలని నిర్ణయానికి వచ్చేసిన బీజేపీ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ప్రచారానికి ఆయన్ను వాడుకుని ప్రయోజనం పొందింది. ఇదే క్రమంలో తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లోనూ బీజేపీ కోసం పవన్ రెండు రోజుల ప్రచారం చేసి వచ్చారు. ఆయా సీట్లలో బీజేపీ గెలవడంతో పవన్ ప్రచారం సక్సెస్ అయినట్లయింది.

## ఏపీ పాలిటిక్స్‌లో ట్రిపుల్ ఆర్ దూకుడు

ప్రచారం జరిగింది. ఇదే సమయంలో కేబినెట్ లో అయినా ట్రిపుల్ ఆర్ కు ఛాన్స్ దక్కుతుందని అంతా భావించారు. అయితే... దీనిపై ట్రిపుల్ ఆర్ నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తూ తనదైన శైలిలో స్పందించారు కూడా! ఈ క్రమంలో... రఘురామ కృష్ణంరాజు ఏపీ అసెంబ్లీ ఉప సభాపతిగా ఎన్నికయ్యారు.. ఆ స్థానంలో ఆశీనులయ్యారు. తనదైన శైలిలో అసెంబ్లీని నడుపుతున్నారనే పేరు సంపాదించుకున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో రఘురామ కృష్ణంరాజుతో పాటు ఆయన అనుచరులు, అభిమానులు అర్ధ సంతృప్తి చెందారనే కామెంట్లు వినిపించాయి. ఈ నిర్ణయంపై పలు రకాల కామెంట్లూ వినిపించాయి. అయితే ఆ అర్ధ సంతృప్తిని పరిపూర్ణం చేసే అన్నట్లుగా ఓ ఆసక్తికర పరిణామం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా ట్రిపుల్ ఆర్ కు కేబినెట్ హోదా కేటాయించబడింది. అవును... ఉండి టీడీపీ ఎమ్మెల్యే, ఏపీ శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజుకు కేబినెట్ మంత్రి హోదా ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆయనకు.. ఆయన అభిమానులకు, అనుచరులకు సంతృప్తి కలిగించే నిర్ణయం అనే కామెంట్లు వినిపిస్తున్నాయి!

## సీమరాజాకు లోకేష్ ప్రోత్సాహం

స్పందించారు.. ఘాటు విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధికార ఎక్స్ హ్యాండిల్ పై అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. ఎక్స్ వేదికగా టీడీపీ చేస్తున్న పోస్టులపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ అకౌంట్ తో పాటు ఓ యూట్యూబ్ ఛానల్ పైనా గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన అంబటి... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై సీమరాజా అనే పేరుతో నడుస్తున్న యూట్యూబ్ లో అసభ్య పదజాలంతో ధూషిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే సమయంలో టీడీపీ అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి జగన్ పై చాలా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారని అంబటి అన్నారు. యూట్యూబ్ లో సీమరాజా అనే వ్యక్తి వైసీపీ కండువా వేసుకొని పచ్చి బూతులు మాట్లాడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు.

## సర్కార్ గుడ్ న్యూస్..!

నాదెండ్ల మనోహర్ ఇవాళ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అన్నం పెట్టే రైతన్నకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తోందని, ఆరుగాలం పండించే పంటను రికార్డు స్థాయిలో రైతుల నుంచి సేకరిస్తోందని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ మేరకు ధాన్యం సేకరణ ఏ స్థాయిలో ఉందో ఆయన గణాంకాలను కూడా విడుదల చేశారు. నిన్నటి వరకు రూ.2,584.62 కోట్లతో 1,61,568 మంది రైతన్నల నుంచి 11,22,699 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు మంత్రి మనోహర్ తెలిపారు. ఇవాళ రూ.2,678.63 కోట్లతో 1,67,299 మంది రైతుల నుంచి 11,63,510 మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడించారు. అంటే రూ.94.01 కోట్లతో 5,731 మంది రైతు సోదరుల నుంచి 40,811 మెట్రిక్ టన్నులు సేకరించామని ఆయన తెలిపారు. సేకరించిన ధాన్యానికి కేవలం 48 గంటల్లోనే వారి ఖాతాల్లో జమచేయడం రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలిచిపోయిందని ఆయన చెబుతున్నారు.

## లోకేష్ ప్రోత్సాహం

చేసుకుని మరీ విమర్శలు చేసుకుంటుంటారు! ఈ నేపథ్యంలో తాజాగా వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు.. ఘాటు విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధికార ఎక్స్ హ్యాండిల్ పై అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. ఎక్స్ వేదికగా టీడీపీ చేస్తున్న పోస్టులపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ అకౌంట్ తో పాటు ఓ యూట్యూబ్ ఛానల్ పైనా గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన అంబటి... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై సీమరాజా అనే పేరుతో నడుస్తున్న యూట్యూబ్ లో అసభ్య పదజాలంతో ధూషిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే సమయంలో టీడీపీ అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి జగన్ పై చాలా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారని అంబటి అన్నారు. యూట్యూబ్ లో సీమరాజా అనే వ్యక్తి వైసీపీ కండువా వేసుకొని పచ్చి బూతులు మాట్లాడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. ఇలాంటివి మానుకోవాలని తాను ఇప్పటికే చెప్పానని.. వాటిని ఆపకపోగా లోకేష్ ప్రోత్సాహంతో మరింత రెచ్చిపోయి దూషిస్తున్నాడని చెప్పారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే తమ మనోభావాలు దెబ్బ తినవా.. చంద్రబాబును విమర్శిస్తే మాత్రం వారి మనోభావాలు దెబ్బతింటాయా అని ప్రశ్నించారు. రెండేళ్ల కిందట పెట్టిన పోస్టులను చూపించి తమ కార్యకర్తలను అరెస్ట్ చేసి, నెల రోజులుగా జైల్లో నిర్బంధించారని తెలిపారు. అతడిపైనా పోలీసులు చర్యలు తీసుకునే వరకూ పోరాడతామని అంబటి తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని అంబటి రాంబాబు తేల్చి చెప్పారు. ఈ వ్యవహారాలపై ఇప్పటికే ఈ నెల 17, 18, 19 తేదీల్లో పలు పోలీస్ స్టేషన్లలో పలు ఫిర్యాదులు చేశామని.. అయితే ఇప్పటివరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని అన్నారు! వీటిపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు.

## ఘన నివాళులు

స్వపరిపాలన రూపక ల్పనను రాజ్యాంగబద్ధం చేశారన్నారు రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు కరదీపిక లాంటిదని, దేశం సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేస్తోందన్నారు రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో గొప్ప విశిష్ట స్థానం ఉందన్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడమేనన్నారు ప్రజల హక్కులకు రాజ్యాంగం రూపాన్ని ఇచ్చిందన్నారు. ప్రజాస్వా మ్య సాంప్రదాయాలు పరిరక్షణ చేయడానికి స్వతంత్ర ప్రతిపత్తి గల సమర్థవంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థకు రూపకల్పన చేశారని, రాజ్యాంగ చట్టం ముందు సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాలను అధ్యయనం ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థ పాత్ర బలోపేతం చేయడం జరిగిం దన్నారు. ప్రాథమిక హక్కులకు రాజ్యాంగంలో పెద్ద పేట వేశారన్నారు

కుల వివక్షత అంటరాని తనం వంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువ తార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.

అంటరానివాడిగా పుట్టి బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదా లతో అందరిని సంఘటితం చేశారన్నారు. బలహీనవర్గాల వారికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు, రిజర్వేషన్లు పొందుపరిచారన్నారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించి దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూప కల్పన చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి భారత రాజ్యాంగ పిత'గా కీర్తించబడ్డారన్నారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారని మానవీయ విలువలతో కూడిన జీవనాన్ని గడిపారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వి మదనమోహన్రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదించిందన్నారు. ఆయన సామాజిక,ఆర్థిక, రాజకీయ అంతరాలపై సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. అందుకే ఐక్య రాజ్య సమితి అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తించిదని. ఆయన జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ విషయమ న్నారు అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన విశ్వమానవుడుగా కీర్తించబడ్డారన్నారు. నేడు మనమంతా రాజ్యాంగం కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నామన్నారు బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక సమానత్వ సాధన కోసం స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగారన్నారు. 1956 డిసెంబర్ 6న తుది శ్వాస విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు, ఐ సి డి ఎస్ పి డి ఎం ఝాన్సీ రాణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రధాన సెంటర్ లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సంఘ నాయకులు లాడే శ్రీనివాసరావు, చదలవాడ కృపాకర్, గ్రామీణ వైద్యులు డాక్టర్ సాగర్, నిమ్సి సెకండ్ హ్యాండ్ బైక్ షోరూం నిర్వాహకులు నక్క విజయరత్నం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, అంబేద్కర్ యొక్క అడుగుజాడల్లో మనము మరియు మన పిల్లల్ని నడిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఏదో ఒక వర్గానికి చెందిన వారు కాదని, మనం ఈరోజు అనుభవిస్తున్నటువంటి ప్రతి రిజర్వేషన్లు ఆనాడు ఆయన రాజ్యాంగంలో పొందుపరిచారు కాబట్టి ఈరోజు మనం ప్రతిఫలం అనుభవిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తదనంతరం దళిత సంఘం నాయకులు అంబేద్కర్ జోహార్, అంబేద్కర్ అమర్ రహే, వర్ధిల్లాలి అంబేద్కర్ ఆశయాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరుదళిత సంఘం నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నక్క రజిని కుమార్, అరవింద్ బాబు, జీవన్, ఆనంద్, కంటెం రమేష్, యువజన నాయకులు మెల్లెం నాగేంద్రబాబు,పండ కృష్ణయ్య మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలకు

ఉంటే అక్కడ వినాశనం విధ్వంసం ఎవరికోసం ఈ మావోయిస్టు వారోత్సవాలు అన్న ఓ అన్నబి బివారోత్సవాలని, వజ్రోత్సవాలని, మీ ఉచ్చులోనికి లాగొద్దు, సభలంటూ సమావేశాలు అంటూ మమ్ము వేధించవద్దు అంటూ అలాగే స్థూపాలు కట్టాలని మీ పాపాల్లో మాకు పాలు పంచవద్దు. మీ దారికి రావాలని బెదిరించవద్దు. మా గిరిజనుల సహనం పరీక్షించవద్దు అన్నావో అన్న... వంటి విషయాలతో పోస్టర్లు వెలిశాయి. శుక్రవారం ఏడుగురాళ్లపల్లి సంతలో కూడా స్థానిక గిరిజన గ్రామస్తులు మావోయిస్టు వారోత్సవాలను వ్యతిరేకిస్తూ , మావోయిస్టులకు వ్యతిరేకంగా స్లొగన్స్ ఇస్తూ,ర్యాలీ నిర్వహించడం జరిగింది.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...







# అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

**ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు**

**ముమ్మిడివరం, విశ్వంవాయిస్ న్యూస్**

డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పేర్కొన్నారు. శుక్రవారం ముమ్మిడివరం టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ 68,వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బుచ్చిబాబు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని బుచ్చిబాబు కొనియాడారు. అంబేద్కర్ బావాజాలంతోనే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి గత 40,సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి అంబేద్కర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి దళిత వర్గాల అభివృద్ధిని అడ్డుకుందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం దళితుల అభివృద్ధి కొరకు మాల, మాదిగ,రెల్లి కార్పొరేషన్లకు సుమారు 340,కోట్లరూపాయలు కేటాయించి దళిత పథకాల పునరుద్దరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ ,గొలకోటి దొరబాబు,తాడి రామనరసింహారావు,తాడి జానకి రామ్, దొమ్మేటి రమణ కుమార్ ,ముమ్మిడివరం పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, నడింపల్లి శ్రీనివాసరావు, సాగిరాజు సూరిబాబు రాజు, సలాది నానాజీ, తాడి జానకిరామ్ , ఏళ్ల ఉదయ్ ,మెండి కమల, పాయసం చిన్ని,గెద్దం శ్రీనివాసరావు, కాశి లాజరు,కూడుపూడి మల్లేశ్వరి, పాయసం చిన్ని,బురుగు కళ్యాణ్, నీతి పూడి వంశీ, తోత్తర మోడీ జ్యోతి బాబు, చెల్లి సురేష్ , మోర్త వర్మ,రామాయణం రాజు,చింతకింద కృష్ణ, గద్దం శ్రీరామ్ ,తది తరులు పాల్గొన్నారు.

### తులా వారి వివాహ వేడుకల్లో
# కూటమి నాయకులు సందడి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, భద్రకాళి లేఅవుట్, వీరన్న బాబు గుడి సెంటర్, బండారులంక గ్రామస్తులు తులా వరప్రసాద్ వీర వెంకటరత్నం(భుజంగం) సతీమణి శివకుమారి దంపతుల జేష్ఠ కుమారుడు చి. షణ్ముఖ వీర వెంకట సత్యనారాయణ వివాహ కార్యక్రమానికి హాజరై వరుడు ను ఆశీర్వదించిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఈ వేడుకలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నల్లా స్వామి, అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలరులు దున్నాల దుర్గ, చిక్కాల ముద్దుబాబు, బులియన్ మార్కెట్ మాజీ అధ్యక్షులు చింతలపూడి సత్తిబాబు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తి బాబు, జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, కల్వకొలను తాతాజీ శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.



### భవిష్యత్ తరాలు బాగుండాలనే
# అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు

*బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్*

*భారతదేశ సమగ్ర అభివృద్ధికి రాజ్యాంగ రచన ద్వారా కృషి చేసిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్*

*అంబేద్కర్ 68వ వర్ధంతిలో నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,మాజీ ఎం పీ మార్గాని భరత్ రామ్, టి.కే విశ్వేశ్వర్ రెడ్డి*





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా గోకవరం బస్ స్టాండ్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్,కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో 68వ వర్ధంతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించకపోతే బడుగు బలహీన వర్గాల దుస్థితి ఏవిధంగా ఉండేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సదుద్దేశంతో ఆయన ముందుచూపుతో భారత రాజ్యాంగాన్ని సంక్షేమ అభివృద్ధి వైపు పయనించేలా రచించారని అన్నారు. ముందు చూపుతో అన్ని వ్యవస్థలు సక్రమంగా ఉండేలా కుల సమీకరణలు, విద్యావ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థ విఘాతం కలగకుండా రాజ్యాంగ రచన జరిగిందని కొనియాడారు. అంబేద్కర్ జయంతిని క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి వంటి పండుగలా మనమంతా ఘనంగా జరుపుకుందామని పిలుపు ఇచ్చారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లే విధంగా రాజ్యాంగం రచించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే చెందుతుందని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం రాజ్యాంగంలో అనేక ఆర్టికల్స్ పొందుపరిచారని వివరించారు. బిజెపి నాయకులు బొమ్మల దత్తు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకొని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ కు పలు రాజకీయ పార్టీల నాయకులు ఉద్యోగ సంఘాల నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి ధారా ఏసురత్నం, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు దాసి వెంకటరావు, సిహెచ్ సుబ్బారావు, బిజెపి నాయకులు బొమ్మల దత్తు, రేలంగి శ్రీదేవి, కొరగంటి సతీష్,చాపల చిన్న రాజు, కాశీ నవీన్ కుమార్, డాక్టర్ ఖండవల్లి లక్ష్మి,కప్పల వెలుగు కుమారి,తురకల నిర్మల, మోత నాగలక్ష్మి, నక్క శ్రీ నగేష్, విజయలక్ష్మి,తాటిపాక రత్నం, దుప్పటి మధు మూర్తి,దళిత నాయకులు ఎల్.వి.ప్రసాద్, మర్రి బాబ్జి, జార్జ్ ఆంటోని, ఉసురుమర్తి రామారావు, ఎంపీడీ కృపావరం, అద్దాల కుమార్ బాబు, సంక్షేమ శాఖ ఉద్యోగ సంఘం నాయకులు ఎం. సందీప్, ఎల్.వి. ప్రసాద్, ముప్పిడి రాజు, బాబి, బీసీ వెల్ఫేర్ సంఘం నాయకులు పిల్లి రమేష్ , రెల్లి కుల సంక్షేమ సంఘం నాయకులు నీలాపు వెంకటేశ్వరరావు,యర్రంశెట్టి రాజకుమార్,రాయి అప్పన్న బాబు, బంగారు నాగేశ్వరావు, బీసీ నాయకులు సానబోయిన రామారావు,కేకే సంజీవరావు, రాచపల్లి ప్రసాద్,బొట్టు సునీల్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు పి.సత్యనారాయణ, పి.రామారావు, కోరుకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపురంలో విజయవంతమైన
# పిడిఎస్‌యు 50 వసంతాల భారి ప్రద్రర్శన





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పీ.డీ ఎస్ .యు 50 వసంతాల వేళ విప్లవ విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో సమాజంలోని అవినీతి, అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని- ఆల్ ఇండియా జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ ప్రసంగించారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాల పి.డి.ఎస్.యు విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభ రామచంద్రపురం స్థానిక ఎల్ఐసి సెంటర్ నుండి మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు రాజగోపాల్ సెంటర్, అక్కడనుండి కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనం వరకు వందలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన,అమర వీరుల జెండా ఆవిష్కరణ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం జరిగిన పిడిఎస్ 50 వసంతాల విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభ కు పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు అధ్యక్షత వహించారు.ఈ సభకు ప్రధాన వక్తలుగా పి.డి.ఎస్.యు ఆల్ ఇండియా జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, ఏపీటిఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రరావు, యుటిఎఫ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడిన సందర్భం గా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం 70 వ దశకంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం ప్రపంచవ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జార్జిరెడ్డి,జంపాల, చంద్రశేఖర్ ప్రసాద్ ల నాయకత్వంలో ఏర్పడి దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకించి ప్రభుత్వాలను గద్దె దింపిన చరిత్ర ఈ రాష్ట్రంలో పి.డి .ఎస్.యు కు మాత్రమే ఉందని అన్నారు. పేద,దళిత, గిరిజన, వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్షిప్స్, పెంపు కొరకు రాజీలేని పోరాటాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించిన ఘనత పి.డి.ఎస్.యు సంఘానికి ఉందని అన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై అత్యాచారాలు, దాడులకు వ్యతిరేకంగా ప్రాణాలను ఎదురొడ్డి నిలబడ్డ సంస్థ పి డి ఎస్ యు.కుల నిర్మూలన జరగాలని. సమాజంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను తయారుచేసిన బ్రాహ్మణీయ హిందూ మనువాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా భావజాల పోరాటాలను కొనసాగించిందని, సమాజంలో అంతరాలు తొలగి పోవాలంటే మనుషులం దరికి ఒకే రకమైన సమానమైన శాస్త్రీయ విద్యా విధానం కావాలని పీ.డీ.ఎస్.యు తన లక్ష్యంగా ఎంచుకొని గత 50 ఏళ్లుగా పని చేస్తున్నదని అన్నారు. పి.డి .ఎస్.యు తన పరిణామ క్రమంలో ఎన్నో రాజ్య నిర్బంధాలకు గురికావడమే కాకుండా విలువైన ప్రాణ త్యాగాలు చేసి విద్యార్థి అమరవీరులు కలిగిన సంస్థగా పి డి ఎస్ యు తన చరిత్రను రక్తాక్షరాలతో లిఖించుకున్న మహొజ్వల చరిత్ర పి .డి .ఎస్ .యు కు ఉందని వారు తెలిపారు. అదేవిధంగా పి .డి .ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం, పి.వై .ఎల్ రాష్ట్ర అధ్యక్షులు వి.చిట్టిబాబు సభలో మాట్లాడుతూ విద్యారంగంలో ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం వలన విద్యార్థులకు సామాజిక స్పృహ లేకుండా పోతున్నదని, కార్పొరేట్ విద్యావ్యవస్థ పెరిగి కేవలం విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు సేవకులుగా మారి పనిచేస్తున్నారని అన్నారు. విద్యలో సామాజిక అంశాల తొలగింపు వల్ల సమాజం సంక్షోభంలోకి కూరుకుపోతున్నదని కుటుంబంలో లేదా వ్యక్తిగత జీవితంలో ఏవైనా సమస్యలు ఏర్పడితే వాటిని ధైర్యంగా ఎదుర్కొనలేక కనీసం మనిషి వేరొక మనిషితో తన సమస్యలను చర్చించుకోలేని దుస్థితికి నెట్టబడి ఆత్మహత్యలకు పాల్పడుతున్న దీనమైన స్థితి నేడు సమాజంలో నెలకొని ఉందని.ఈ రకమైన సామాజిక సమస్యల కు పరిష్కారం చూపే విధంగా పి .డి .ఎస్.యు విద్యార్థులను సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.పి .డి .ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ ,అరుణోదయ కళాకారుడు శ్రీను తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ,చింతా రాజారెడ్డి,కరిపోతుల నవీన్,వీర,శైలజ, జ్యోతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపురం డివిజన్ నలుగుమూలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



### శంఖవరంలో
### మూడు విత్తన దుకాణాలపై
# విజిలెన్స్ !

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని శంఖవరం, కత్తి పూడిలోని మూడు విత్తన దుకాణాల్లో రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఒక దుకాణంలో అంతా సవ్యంగానే ఉండగా, నిబంధనలను అతిక్రమించిన రెండు దుకాణాల యజమానులపై 6 ఏ కేసులను నమోదు చేసారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలోని వివరాలు ఇలా ఉన్నాయి. రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిణి ఎం.స్నేహిత ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులతో సంయుక్త ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఇందు ఆగ్రో ఏజెన్సీస్ లో భౌతిక నిల్వల (గ్రౌండ్ బ్యాలెన్స్) దస్త్రాల ప్రకారం ఉండాల్సిన వాస్తవ నిల్వలకన్నా ఎక్కువగా ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించారు. ఫలితంగా సదరు దుకాణ యజమానిపై 6-ఏ క్రింద కేసును శంఖవరం మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ నమోదు చేసారు. సుమారు రూ. 1,34,213 విలువ గల 11.020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసారు. శివచెమ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ దుకాణంలోని పారామెక్స్ క్రిమి సంహారక మందుల ప్యాకేజీలపై యూనిట్ విక్రయ ధర లేనందున ఆ దుకాణం యజమానిపై లీగల్ మెట్రాలజీ అధికారులు కేసును నమోదు చేసారు. అలాగే శ్రీ వీరభద్ర ఏజెన్సీస్ ను తనిఖీ చేయగా అందులో ఎటువంటి వ్యత్యాసాలు కనిపించలేదు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ %ఆ% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లోని ఎరువులు, విత్తనములు, పురుగు మందుల దుకాణాల్లో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని, ఎవ్వరైనా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను గరిష్ఠ అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మినా, అక్రమ నిల్వలు వుంచినా, నకిలీ విత్తనాలు అమ్మినా, స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించక పోయినా సదరు దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిణి ఎం.స్నేహిత ఈ ప్రకటనలో తెలిపారు. ఏం తిన్నారో ... ఎంత తిన్నారో ఏమో గాని ఈ దుకాణాలు ఏయే ఊర్లలోనివో, కేసులకు బాధ్యులైన యజమానుల పేర్లను ఈ ప్రకటనలో వెల్లడించకుండా గోప్యంగా ఉంచడం మాత్రం చెప్పుకోతగ్గ విశేషం. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు వెంకట నాగ రాజు, నవీన్ కుమార్, వీరబాబు, కిషోర్ పాల్గొన్నారు.

### అధ్వాన్నంగా గొల్లపాలెం
# కుయ్యేరు రహదారి

**ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం కుయ్యేరు రహదారిని వెంటనే నిర్మించాలని కోరుతూ యుటిఎఫ్ , ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గొల్లపాలెం నుండి కుయ్యేరు వరకు సి పి ఎం పార్టీనాయకులు ,ప్రజాసంఘాల నాయకులు రహదారిని పరిశీలించారు ఈ సందర్భంగా కాకినాడ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం ఎంతో ఆర్భాటంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ 36 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రహదారికి శంకుస్థాపన చేశారు.మంత్రి చెల్లుబోయినవేణుగోపాలకృష్ణ సంవత్సరంలోపు ఈ రహదారి పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అతి గతి లేకుండా పోయిందన్నారు. రోడ్లు వెంబడి ఉన్న చెట్లను నరికివేసి అక్కడక్కడ మరమ్మతులు చేయడం జరిగింది అన్నారు వెంటనే గొల్లపాలెం . నుంచి కొయ్యూరు వరకు వెంటనే రోడ్డు నిర్మించి ప్రమాదాల నివారించాలని ఆయన కోరారు మండల కన్వీనర్ వళ్ళు రాజబాబు మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారితో పాటు గ్రామాలకు వెళ్లే రహదారులు కూడా పూర్తిగా చిద్రమయ్యాయని ఆయన తెలిపారు. ఈ ప్రధాన రహదారిలో మూడు ప్రధాన వంతెనలు ఉండగా ఒకటి మాత్రమే ఇప్పటివరకు పూర్తయిందని మిగతా రెండు వంతెనలు కనీసం ప్రాథమిక దశలో కూడా లేదన్నారు. వంతెన నిర్మాణాలు వెంటనే చేపట్టాలన్నారు కాకినాడ జిల్లాకు కాజులూరు మండలం కొద్ది దూరంలో ఉన్నప్పటికీ ఉద్యోగులు ఎవరు ఇక్కడికి రావడానికి ఇష్టపడటం లేదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారిపై దృష్టిసారించి వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వల్లు రాజబాబు కురుపూడి భూచక్రం , మరియు పెంకె రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెంలోని బెతెస్థా ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ క్రీస్తు జీవితం శాంతికి, సమాధానానికి ప్రతీకగా నిలిచిందని చెప్పి క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రైస్తవ సోదర సోదరీమణులంతా గొప్ప వేడుకగా జరుపుకునే క్రిస్మస్ పండగ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని సత్యానందరావు అన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును సత్యానందరావు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, కాస సాగర్,జక్కంపూడి వెంకటస్వామి,సాధనల శ్రీనివాస్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ భీమరావు రామ్ జీ
## అంబేద్కర్ 68వ వర్ధంతి ఘన నివాళులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో డాక్టర్ భీమరావు రామ్ జీ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఏప్రిల్ 14 వ తేదీ 1891 జన్మించారు. ఈయన 1956 డిసెంబర్ 6తేదీన పరమపదించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్ని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.



### రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని
## భవిష్యత్తులో కూడా ప్రజల క్షమించే పరిస్థితి లేదు

**- అడ్డగోలు ఒప్పందాలు కారణంగానే విద్యుత్ చార్జీల భారం**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా ఆదాని గ్రూపుతో ఒప్పందాలు చేసుకోవడం వలన రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడింది అప్పట్లో రూ 1.90 లభించే యూనిట్ విద్యుత్ రూ.2.49 కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలపై జగన్ ప్రభుత్వం పెద్ద భారం మోపింది.ఇప్పుడు ప్రభుత్వం ఆ భారాన్ని ఎలా మోయాలా అని ఆలోచన చేస్తుండగా,విద్యుత్ చార్జీలు పెంచేస్తున్నారు అంటూ జగన్ సంస్థలు గగ్గోలు పెడుతున్నాయి కొండలు, కోనులు, పోర్టులు కనపడినదల్లా దురాక్రమణ చేసిన వైసీపీ గద్దలు ప్రజలను ఏమార్చడం కోసం ఒకే పనిగా అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి.అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్ట్ ని పూర్తి చేయడానికి కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమీకరిస్తుంది.రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర రోడ్లు ఆధునికరణ కొరకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గతుకుల రోడ్లకు ప్యాచ్ వర్క్ చేపట్టింది.రాష్ట్రాన్ని ఒక క్రమ పద్ధతిలో సక్రమ మార్గంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే చూడలేక వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారు రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని భవిష్యత్తులో కూడా ప్రజల క్షమించే పరిస్థితి లేదు అని ముత్యాల బాబ్జి

**జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి**

కాసా విజయ సాగర్ కొత్తపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ కొత్తపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు వీధి విజయ భాస్కరరావు అన్నారు.

### ధీరూభాయి అంబానీ పుట్టినరోజు పురస్కరించుకుని
# 8.9.10. విద్యార్థులకు క్విజ్ పోటీలు



**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** క్విజ్ పోటీలు విద్యా ర్థినీ విద్యార్థులలో సృజనాత్మక విజ్ఞానాన్ని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు దోహ దపడి చిన్ననాటి నుండే పోటీతత్వాన్ని అలవర్చి నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించేందుకు మార్గ నిర్దేశం చేస్తాయని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు రిలయన్స్ ధీరూభాయి అంబానీ క్విజ్ పోటీలు 2024 ద్వారా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలను ఆమె శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో నిబీడీకృతంగా దాగివున్న సృజనాత్మకత నైపుణ్యాలను మెరుగు పర చేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. 2010 నుంచి రిలయన్స్ సంస్థ వ్యవస్థాపకులు ధీరు భాయి అంబానీ పుట్టిన రోజు పురస్కరించుకుని విద్యార్థు ల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా క్విజ్ పోటీలని ర్వహించడం అభినందనీ యమన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఇటు వంటి క్విజ్ పోటీల్లో పాల్గొ నడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా వ్రాయగలుగుతారన్నారు. ఉపాధ్యాయులు రోజువారీ పాఠ్యాంశాలతో పాటు క్విజ్ పోటీల్లో పాల్గొనే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో రిలయన్స్ సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. ప్రతి విద్యార్థిలోను కనబడని నైపుణ్యత దాగి వుంటుందని, ఆ మేధస్సును వెలికితీయడానికి రిలయన్సు సంస్థ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు వివిధ అంశాలపై కష్టపడి చదివి ప్రాక్టీస్ చేసినట్లయితే వాటిని త్వరగా గుర్తుకు తెచ్చు కోవడానికి క్విజ్లు దోహదపడ్డాయని, ఈ క్విజ్లో నేర్చుకున్న అంశాలు జీవితాంతం గుర్తుండి పోతాయని, దీనిద్వారా విద్యార్థుల కు సమయపాలనపై సరియైన స్పష్టత వస్తుందన్నారు. కష్టపడి చదవటం, తదనుగుణంగాఅప్లికేషన్ ప్రాక్టీస్ చేస్తే అవే విద్యార్థుల విజయానికి సోపానా లుగా నిలుస్తాయన్నారు. తక్కువ వ్యవధిలో స్పందించేందుకు సిలబస్‌తో పాటు, జనరల్ నాలెడ్జ్, కరెంటు అఫైర్సు తెలుసుకునేందుకు ఈ క్విజ్లు దోహదపడతాయన్నారు. ఈ క్విజ్లు మూలం గా రెగ్యులర్‌గా చదివే చదువులోనూ భయాం దోళనలు తొలగి ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొంది ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మార్గం సుగమం అవుతుందని విద్యార్థినీ, విద్యార్థులలో నిగూఢంగా ఉన్న మేధాసంపత్తిని, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ క్విజ్లు దోహదపడ్డాయన్నారు. కోనసీమ పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాఠవాలను వెలికితీసి కోనసీమ ప్రాంత కీర్తిని ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ సామాజిక భాధ్యతలో భాగంగా విద్యారంగ అభివృద్ధికి ప్రోత్సాహాలు అందించడంతో పాటుగా క్విజ్లు, స్కీముల ద్వారా ఎంత గానో కృషిచేస్తోందన్నా రు. రిలయన్స్ సంస్థ సిఎస్ ఆర్ హెడ్. పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా సంస్థ ధీరూబాయి అంబానీ పేరిట క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యారినీ, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిం చడం జరుగుతుందన్నారు. వీరితో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమ తులు పంపిణీ చేశారు. రిలయన్స్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ ధీరూభాయి అంబానీ జయంతిని పురస్కరించుకొని జిల్లాల వారీగా క్విజ్జులు నిర్వహించడం జరుగుతుంద న్నారు. క్విజ్జుల ద్వారా ప్రతిభను చాటుకునేందుకు చక్కటి వేదికను సంస్థ ఏర్పాటు చేసింద న్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మ కతను మేధాశక్తి సంపత్తిని కనబరిచి, క్విజ్ పోటీల ద్వారా మరింతగా నాలెడ్జిను పెంచుకోవాలని సూచించారు. తొలుత ధీరు భాయి అంబానీ చిత్రపటానికి పూలమా లలు అలంకరించి పుష్ప గుచ్ఛాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రిలయన్స్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. జిల్లాలోని 120 ఉన్నత పాఠశాల నుండి ఒక్కొక్క పాఠశాలకు నలుగురు చొప్పున 480 మంది వచ్చి ఈ క్విజ్ పోటీల్లో పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన జడ్పీహెచ్ఎస్ పి గన్నవరం విద్యార్థులు జి గురు రామచరణ్, ఎల్ అజేయుడులకు లాప్టాప్ లను బహూకరించారు. రన్నర్స్ గా నిలిచిన జడ్.పి.హె చ్.ఎస్ వీరవెల్లిపాలెం విద్యార్థులు కే మౌనిక ఎన్ఎస్ఎల్ పద్మజ లకు టాబులు బహుకరిం చారు ఊబలంక, దంగేరు, మామిడి కుదురు, సిరిపల్లి ఇందుపల్లి పాఠశాలలకు చెందిన 10 మంది విద్యార్థుల సైకిళ్లను ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ప్రైవేటు విభాగంలో భాగంగా విన్నర్స్ గా నిలిచిన ఆదిత్య టాలెంట్ స్కూల్ గొల్లగూడెం విద్యార్థులు అక్బరు, రోహిత్ లాప్టాప్ లను బహుకరించారు రన్నర్స్ గా నిలిచిన నక్షత్ర స్కూల్ మెర్లపాలెం విద్యార్థులు పూజ్యశ్రీ రామకృష్ణారెడ్డి లకు టాబులను బహుకరిం చారు . సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కొత్తపేట, సివి రామన్ పబ్లిక్ స్కూల్, అమ లాపురం, వేగాదేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అమలాపురం, భాష్యం స్కూల్ ముమ్మిడివరంలకు చెందిన పదిమంది విద్యార్థులకు సైకిళ్లను జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష చేతుల మీదుగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్ ఏ జీకే మూర్తి రిలయన్స్ సిబ్బంది పాల్గొన్నారు

## పట్టభద్రుల పోటీపై 9న పేపకాయల ప్రకటన



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** 2025వ సంవత్సరం జనవరి లేదా ఫిబ్రవరి నెలలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలానికి చెందిన పేపకాయల రాజు ప్రణాళికలు రూపొందిస్తున్న విషయం పట్టభద్రులకు విదితమే. డిసెంబర్ 3న అల్లూరి సీతారామరాజు జిల్లా, డిసెంబర్ 4న పశ్చిమ గోదావరి జిల్లా, డిసెంబర్ 5న ఏలూరు జిల్లా, డిసెంబర్ 6న తూర్పుగోదావరి జిల్లాలలో పట్టభద్రులతో జరిగిన టి.సిలు విజయవంతం అయ్యాయని పేపకాయల రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు 4 జిల్లాలలో అధిక శాతం పట్టభద్రులు తన పోటీ పట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ తన విజయానికి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. మరో 2 జిల్లాల పట్టభద్రులతో చర్చించ వలసి ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో పాల్గొనేది, లేనిది డిసెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రకటిస్తానని అన్నారు. తన క్లాస్ మేట్స్ సమన్వయంతో పట్టభద్రుల తో పరిచయాలు చేసుకుంటున్నా నని ప్రతి పట్టభద్రునితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పేపకాయల రాజు సమావేశమయ్యారు. ఎన్నికలలో పోటీ చేస్తే విజయానికి అవసరమైన అన్ని అవకాశాలను, అన్ని వర్గాల వారి సేవలను వినియోగించుకోవాలని తన క్లాస్ మేట్స్ కు సూచించారు.

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అధ్యక్షులు పిల్లి మురళీ మోహన్ వెంకటరమణ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేస్తారని కొనియాడారు సీనియర్ న్యాయవాది కొండేపూడి భరతకుమార్ మాట్లాడుతూ అట్టడు గు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆయన పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డివిఎస్ శర్మ, పలివెల సత్యనారాయణ. న్యాయవాదులు ఎన్ వీరభద్రరావు, ఎస్బి ఎస్.కె.కుమార్ స్వామి, కెవివి సత్యనారాయణ, కే.రాహుల్, వినకోటి చంద్రరావు, సూరంపూడి గంగాధరం, సూరంపూడి సత్యనారాయణ, నల్లమిల్లి వీరెడ్డి, శెట్టి రామ్మూర్తి, చోడే జాన్ రత్నం, కే.అబ్బురం, పెద్దిరెడ్డి శ్రీనివాసు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

### వితంతువులకు తక్షణమే
## పెన్షన్ అందించే విధానం అమలు చేయాలి

**టిడిపి నాయకులు గుబ్బల మూర్తి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అధికారంలోకి వచ్చి 150 రోజుల పరిపాలనలో అన్ని వర్గాల ను సంతృప్తిపరుస్తూ అటు అభి వృద్ధిని సంక్షేమాన్ని అందిస్తూ ప్రజా రంజకంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుంది. పెన్షన్ దారులకు సంతోషం కలిగించే విధంగా ఒక నెల పెన్షన్ తీసుకోకపోయిన మూడు నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే విధంగా కూటమి ప్రభు త్వం వెసులబాటు కల్పించింది. అదేవిధంగా భర్త చనిపోయిన నెల రోజులకే పెన్షన్ అందించి వితంతువుల కన్నీళ్లను కూటమి ప్రభుత్వం తుడవాలి. మరణ ధ్రువీకరణ పత్రంతో రేషన్ కార్డు ఆధారంగా ఎటువంటి నిబంధనలు విధించకుండా పెన్షన్ అందించాలి.ఇది నిత్యం అమలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భర్తకు పెన్షన్ అందుతుంటే ఆ పెన్షన్ ను భార్యకు వెంటనే బదిలీ చేయాలి.రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన చేయటం తగదు.పెన్షన్ మీదే ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. పెన్షన్ అందించడం వలన భర్త చనిపోయిన బాధలో ఉన్న భార్యకి ఓదార్పు తోబాటు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం సమయం ఇచ్చినప్పుడే వితంతువుల పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవలసి వస్తుంది.ఆ విధానం వలన భర్త చనిపోయిన భార్యలకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక ఆ విధానానికి స్వస్తి పలికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి.అన్ని వర్గాలను ఆదరిస్తున్న కూటమి ప్రభుత్వం వితంతువులకు తక్షణమే పెన్షన్ అందించే విధానం అమలు చేయవలసినదిగా టిడిపి నాయకులు గుబ్బల మూర్తి విజ్ఞప్తి చేశారు.

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
## ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యం

**68వ వర్ధంతి సభలో ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యమని,ఆ మహనీయున్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల భాగ్యవిధాత, యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత ఐన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆర్థిక వేత్తగా,న్యాయ కోవిదుడుగా,రాజ నీతిజ్ఞుడుగా, సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, డా.బి ఆర్.అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అంటరాని తనం నిర్మూలన, సమ సమాజ స్థాపన, సమాజంలో అందరూ సమానమే అనే నినాదంతో పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు.ఆ మహనీయుని ఆదర్శాలు, ఆశయాలు మనం కొనసాగించాలని కోరారు.ఆయన బాటలో మనం నడవాలని, రాజ్యాంగంలో మనకోసం పొందుపరిచిన చట్టాలు, ప్రాథమిక హక్కులు, విధులు ప్రతి ఒక్కరూ తెలుసుకోని అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీలకు ఓటు హక్కు,కార్మిక చట్టాలు రూపకల్పన, ప్రాథమిక హక్కులు, చదువు యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను దేశాలకు చాటి చెప్పిన అపర మేధావి గా ప్రపంచ దేశాలు గుర్తించయన్నారు. ముఖ్యంగా నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని, చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించి ఆ మహనీయుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ

**రక్తదాన శిబిరంలో తొగరుమూర్తి**




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రామచంద్రపురం, కొమరిపాలెం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఉద్యోగులు 20 మంది రక్త దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు.రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగరు మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ ప్రతీ యువతీ యువకుడు బ్యాంకు ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రక్తదాన అవసరాన్ని గుర్తించాలని కోరారు. ఆపద సమయంలో రక్తం అందక ప్రతి 10 మందిలో నలుగురు చనిపోతున్నారు.రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్నవారిని ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమయంలో పెద్ద ఆపరేషన్ సమయంలో బ్రతికించుకోవాలంటే రక్తదా తలు అందుబాటులో లేక ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మూర్తి తెలిపారు. రక్తదానం చేయడం వల్ల బలహీనత వస్తుందని ఏ అధ్యాయనము పేర్కొనలేదని, 18 నుండి 60 సంవత్సరములు వయసు ఉన్న ఆరోగ్యవంతులు నిస్సంకోచంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆపరేషన్ మేనేజర్ గవర శ్రీను, బ్రాంచ్ మేనేజర్ అజ్జరపు సంతోష్‌కుమార్, అనిల్‌కుమార్ శ్రీలక్ష్మి విజయభాస్కర్, ఉలిశెట్టి బాబి, పేపకాయల రాంబాబు, రుద్రాచార్యులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ సునీత, టెక్నీషియన్స్ వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ టిడిపి అధ్యక్షుడి వీర్రాజుపై దాడిపై కేసు నమోదు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గ్రామ టిడిపి అధ్యక్షుడిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయవరం ఎస్ఐ పి.బుజ్జిబాబు శుక్రవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చెల్లూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు చంద్రు వీర్రాజుపై గురువారం రాత్రి 10 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వెనకనుంచి బీర్ సీసాతో దాడిచేసి పారిపోయాడు. చికిత్సకై రామచంద్రాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుండి వచ్చిన ఇంటిమేషన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని టేకులబోరు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు మోతుకూరు వెంకన్న, ఎడ్ల గణేష్ ఎడ్ల రాంబాబు ఎడ్ల వెంకటేష్, శ్రీరామ్ రామచంద్రం రాజు, వీరబాబు, పెద్దన్న నాచుపల్లి వెంకట కృష్ణ, భూపతి దుర్గారావు, నల్లమోతుల కృష్ణార్జునరావు పలువురు పాల్గొన్నారు



## చెట్టు కొమ్మ పడి కూలిన గృహం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం కేంద్రంలో ఉన్న పంచాయతీ రేవులో మెట్ల దగ్గర ఉన్న బళ్లా ఉమారాణి గృహం పై చెట్టు కొమ్మ పడి గృహం కూలిన సంఘటన జరిగింది. గృహం లో ఆ సమయం లో ఎవరు లేకపోవడం తో ఎటువంటి హాని జరగలేదు. గృహ యజమాని బళ్లా ఉమారాణి తనకు న్యాయం చేయాలనీ అధికారుల్ని సంప్రదించారు.


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

శనివారం 7/డిసెంబర్/2024
www.viswamvoice.com






## ప్రతి నెల మొదటి శుక్రవారం 104 వైద్య సేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలి : డాక్టర్ రాజీవ్





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, ప్రతినెల మొదటి శుక్రవారం రోజు 104 వైద్య సేవలను కూనవరం గ్రామస్తులు వినియోగించుకోవాలని డాక్టర్ రాజీవ్ తెలిపారు. కూనవరం గ్రామంలో ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున 104 వాహనం ద్వారా గ్రామస్తులకు వైద్య సేవలు అందించబడతాయని, ఈ వైద్య శిబిరంలో అనారోగ్యంగా ఉన్న వారికి పరీక్షలు జరిపి, తగిన మందులు ఇవ్వబడునని డాక్టర్ రాజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రత్తయ్య, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## పోషణ వాటికల ఫలాలను లబ్దిదారులకు అందించండి

**- జిల్లా స్త్రీ, శిశు సంరక్షణ సాధికారిత అధికారిణి - శంఖవరం, రౌతులపూడి మండలాల్లో పర్యటన**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని శంఖవరం, ప్రత్తిపాడు మండలాల్లోని మైదాన, ఆదివాసీ గ్రామాల్లో కాకినాడ జిల్లా స్త్రీ, శిశు సంరక్షణ సాధికారిత అధికారిణి కొండా ప్రవీణ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ రెండు మండలాల్లోని ఐసిడిఎస్ పథకం పరిధిలోని డి.మల్లాపురం, డి.పోలవరం, మాసంపల్లి, కొత్త అచ్చంపేట, కె.జంగాలపేట గిరిజన గ్రామాల్లోని మినీ అంగన్వాడీ కేంద్రాలను, అలాగే గొంధి కొత్తపల్లి -1, కత్తిపూడి -1 హబ్ అంగన్వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆయా కేంద్రాలను ఆమె క్షణ్ణంగా తనిఖీ చేశారు. వివిధ దస్త్రాలను, ప్రీస్కూల్ పిల్ల విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు. చిన్నారి విద్యార్థుల తోపాటు వారి సరసన నేలపైనే కూర్చుని కుశల ప్రశ్నలతో వారి అభ్యాసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. బోధనలో కొత్త మెళుకువలను కార్యకర్తలకు వివరించారు. పోషణ వాటికల్లోని సేంద్రీయ వ్యవసాయ సాగు పంటలనూ ఆమె పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల పిల్లల తల్లులు, లబ్ధిదారులైన మహిళలతో నేరుగా ఆమె మమేకం అయ్యారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అనుబంధ పోషకాహార పంపిణీ, గర్భవతి, బాలింత సేవలు, గ్రోత్ మానిటరింగ్ వంటి కార్యక్రమాల నిర్వహణా తీరు తెన్నుల అంశాల గురించి లబ్ధిదారులను ప్రశ్నించి తెలుసు కున్నారు. సాక్షం పథకంలోని గొంధి కొత్తపల్లి -1, కత్తిపూడి -1 అంగన్వాడీ కేంద్రాల కేంద్రాల నవీనీకరణలో భాగంగా చేపడుతున్న తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీ లించారు. గొంధి కొత్తపల్లి -1, కత్తిపూడి -1 అంగన్వాడీ



కేంద్రాలతోపాటు శంఖవరం మండలంలోని 8, రౌతులపూడి మండలంలోని 10 మొత్తం 18 పోషణ వాటికల్లోనూ సేంద్రియ సాగు విధానంలో పెంచుతున్న మామిడి, అరటి మొక్కలు, ఆకు కూరలు, కూర గాయలు, పండ్ల మొక్కలను ఆమె పరిశీలించారు. ఈ పండించిన పంటల ఫలాలను పిల్లలు, గర్భవతులు, బాలింతలకు అందించాలని, తద్వారా వారిలోని రక్తహీనత, పోషణ లోపాలను నివారించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కొన్ని పోషణ వాటికల్లో అరటి, మామిడి వంటి కొన్ని మొక్కలను ఆమె నాటారు. ప్రతీ నెలలోనూ మొదటి, మూడవ శుక్రవారాల్లో అందించాల్సిన బాల సంజీవిని పథకంలోని టేక్ హోమ్ రేషన్ పంపిణీలో భాగంగా బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, ఖర్జూరం, వేరుశెనగ చిక్కి, బెల్లం, రాగిపిండి, బహుళ చిరు ధాన్యాల బాలామృతం పిండిని, కోడి గుడ్లను లబ్దిదార్లకు వారి ముఖచిత్ర హాజరును నమోదు చేసి కొండా ప్రవీణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ తేపర్తి దేవీరత్నపద్మావతి, ఈఓ వింజమూరి అరుణశ్రీ, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## గురుకుల టీచర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**- గిరిజన విద్యార్థుల చదువులు కాపాడాలి**
**- సిపిఎం**



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్స్ వారి యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారని, దానితో ఆ పాఠశాల కళాశాలలో చదువుతున్నటు వంటి గిరిజన విద్యార్థులు చదువులు పాడైపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే గురుకుల టీచర్ల పట్ల నిర్లక్ష్యం వీడి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచన చేసి,గిరిజన విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్తు కాపాడాలని సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఎర్రంపేట, కోతులు గుట్ట గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలలో ఈ నాలుగు మండలాల సంబంధించినటువంటి గిరిజన విద్యార్థుల చదువును అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ విద్యాసంస్థల్లో ఉన్న టీచింగ్ సిబ్బందిలో ఒక ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ మినహాయించి మిగతా అందరూ అవుట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు సీసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, పోడియం లక్ష్మణ్, పత్రా రమేష్,బిరబోయిన దిలీప్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వరుడైన వేళ..

**- వైభవంగా పాల కావడి ఉత్సవం**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు భాగంగా శుక్రవారం స్వామి, అమ్మ వార్లను పెళ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా అలంకరించి ఆలయ అర్చకులు చదువుల సాయి కుమార్ శర్మ, మల్లాది నరేంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాసరి వీర వెంకట సత్యనారాయణ, నాగశివ పార్వతిదేవి దంపతులు పెండ్లి పెద్దలుగా గణపతి పూజతో వధూ వరులను సిద్దం చేసారు. ఈ దంపతులతో ఉత్సవ మూర్తులకు పుణ్యాహవచనం, రక్షా బంధన ధారణ పూజలు నిర్వహించారు. శనివారం జరిగే స్వామి, అమ్మ వార్ల వివాహ వేడుకను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో ముత్తైదువలు పసుపును దంచారు. వీరికి ఆలయ నిర్వాహకులు తాంబూలాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగించి గ్రామోత్సవం, పాలకావిడి ఉత్సవాలను నిర్వహించి భక్తులు, ప్రజలకు కనువిందు చేశారు. గ్రామోత్సవం అనంతరం భక్తుల సమక్షంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అభిషేకాల అనంతరం నీరాజనం, మంత్ర పుష్పములతో స్వామి, అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.

ఆలయ అభివృద్ధి ప్రోత్సాహకులు దాసరి లోవరాజు మాట్లాడుతూ శనివారం షష్టి మహోత్సవం పురస్కరించుకొని ఆలయం వద్ద మహా అన్నదానాన్ని నిర్వహిస్తామని, రాత్రికి స్వామి, అమ్మవార్ల దివ్య కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో జరిపించి, బాణా సంచా కాలుస్తామని వెల్లడించారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే షష్టి మహోత్సవం ప్రజల సహకారం, విరాళాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** స్ఫూర్తిదాయకుడు అంబేద్కర్ ఎమ్మెల్యే సత్యానందరావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రపంచ దేశాలకు సైతం స్ఫూరిదాయకుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట సెంటర్ మరియు పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని దేశాలలో వారు ఈ రూపొందించుకున్న రాజ్యాంగం విఫలమైందని కానీ అంబేద్కర్ రాజ్యాంగం నేటికీ అమలు కావడం ఆయన దూరదృష్టి వల్లే సాధ్యమైందని అన్నారు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,బీర ఇస్సాక్, నల్ల రమణ, వాసంశెట్టి సత్యనారాయణ,రెడ్డీ రామకృష్ణ, పల్లికొండ సుధీర్, కంఠంశెట్టి చంటి, దేవపాటి వెంకటేశ్వరరావు, సిద్ధభాతుల బహుదూర్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ టిడిపి అధ్యక్షుడి వీర్రాజుపై దాడిపై కేసు నమోదు..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామ టిడిపి అధ్యక్షుడిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయవరం ఎస్ఐ పి.బుజ్జిబాబు శుక్రవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చెల్లూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు చంద్రు వీర్రాజుపై గురువారం రాత్రి 10 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వెనకనుంచి బీర్ సీసాతో దాడి చేసి పారిపోయాడు. చికిత్సకై రామచంద్రాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుండి వచ్చిన ఇంటిమేషన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కార్పెంటర్ సంఘం ఉపాధ్యక్షుడిగా మల్లేశ్వరరావు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాణ మూర్తి, రామచంద్రపురానికి చెందిన, తల్లోజు మల్లేశ్వరరావుని జిల్లా కార్పెంటర్ సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పదవి కల్పించిన జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి సంఘం అధ్యక్షులు అప్పారి శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు, సంఘ జిల్లా ఉపాధ్యక్షు లుగా స్వీకరించిన నేను బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, సంఘాన్ని బలోపేతం చేస్తానని, జిల్లా వ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు చేస్తానని, ప్రతి కార్పెంటర్ సమస్యల పైన రాజి లేని పోరాటం చేస్తానని, విశ్వకర్మ యోజన పథకం సద్వినియోగం చేసుకునే లాగా గురించి అందరకు అందేటట్లుగా కృషి చేస్తానని, మండలాల్లో కమిటీలు వేస్తానని అన్నారు. ఈ పదవి ఇవ్వడం పట్ల సంఘ సభ్యులు గున్నేపల్లి భీమశంకరం, పితాని బేబీరావు, కొనుకు వెంకటేశ్వరావు కు సుమే నర్సింహా రాజు సంఘ సభ్యులు హర్షన్ని వ్యక్తపరిచినారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర విభాగం, రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగం (యన్.యస్.యస్) అధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి యస్.అప్పనమ్మ మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు యన్.రమేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప జ్ఞానం ఉన్న వ్యక్తి అని శ్లాఘించారు. చరిత్ర విభాగాధిపతి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశం 1956 డిసెంబర్ 6వ తేదిన ఒక గొప్ప రాజనతిజ్ఞుడ్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమనికి వైస్ ప్రిన్సిపాల్ యమ్.శేఖర్, అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్.నాగేశ్వరావు, కె.శైలజ, జి.హారతి, యస్.అప్పనమ్మ, కె.శకుంతల, కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి జి.సాయి కుమార్ ఆర్. మౌనిక, పి.సుభద్ర తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, సిఐటియు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్ దారుపురెడ్డి కృష్ణ, ఎన్ నరసింహమూర్తి ,కె అప్పన్న, వడ్డి సత్యనారాయణ, హనుమంతు, సుబ్బలక్ష్మి ,ఆర్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు, కుడా చైర్మన్ తుమ్మల బాబుల ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గెడ్డం పెదకాపు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ అలీ, రంది సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, కొరుపూరి రాజు, బేదంపూడి సత్తిబాబు, కటారి శ్రీను, లక్ష్మణ్ దివాకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాసనసభ్యులు బత్తుల తాతయ్య అయ్యారు

### - బత్తుల, తోటవారి ఇంట సందడి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తాతయ్య అయిన సందర్భంగా బత్తుల ఇంట ఆనందం వెల్లువిరడంతో సందడి నెల కొంది. శుక్రవారం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ప్రధమ కుమార్తె శ్రీమతి తోట ప్రత్యూష దేవి నవీన్ కుమార్ దంపతులకు కుమార్తె జన్మించింది. మొదటి కాన్పు అందులోనూ శుక్రవారం సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి జన్మిం చిందని, బత్తుల, తోట వారి ఇంట సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఇంట సంబరాలు జరుపుకుంటూ పలువురికి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన జ్ఞానజ్యోతి అంబేద్కర్

### కొమ్ము సత్తిబాబు

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నిరంతర జ్ఞానజ్యోతి డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి రాజానగరం నియోజకవర్గం కొండగుంటూర్ గ్రామంలో రాజానగరం మండలం టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ కొమ్ము సత్తిబాబు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.



## దళిత యువకుడ్ని పోలీస్ స్టేషన్లో బంధించి సీ.ఐ దాష్టికం

- పులి సాగర్ పై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ.. 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- మాజీ ఎంపీ మార్గాని భరత్
- ప్రభుత్వం దళితులపై వేధింపులను ఆపాలి
- బాధితుడికి న్యాయం జరగాలని డిమాండ్
- అన్యాయంపై జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దళిత యువకుడ్ని అక్రమంగా అరెస్టు చేసి నగ్నంగా పోలీస్ స్టేషన్ లాక్ అప్ లో వేయడం అమానుషమని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం దళిత యువకుడిని అక్రమ అరెస్టు చేసి నగ్నంగా లాక్ అప్ లో వేయడంపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పులి సాగర్ అనే యువకుడ్ని అక్రమంగా అరెస్టు చేసి అమానుషంగా ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో అర్ధ నగ్నంగా లాకప్ లో వేసి దళితుల మనోభావాలు హననం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రమ అరెస్టులు అమాయకులపై దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత యువకుడు మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై కేసులు నమోదు చేయకపోతే హైకోర్టును జాతీయ మానవ హక్కుల కమిషన్ కు, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సంఘటన కు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళిత యువకుడి అక్రమ అరెస్టు అమానుష సంఘటనపై నేషనల్ మీడియా దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఈ సంఘటనలో బాధితుడు పులి సాగర్ తనపై జరిగిన అమానుష సంఘటనలు మీడియాకు వివరించారు. సోషల్ మీడియాలో పెట్టిన ఒక సమస్యను దృష్టిలో పెట్టుకొని పోలీసులు తనపై అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్క శ్రీనగేష్, దాసి వెంకటరావు, కాటం రజనీకాంత్, సలా సావిత్రి, పోలు విజయలక్ష్మి, గుర్రం గౌతం, మజ్జి అప్పారావు, సంకిస భావాని ప్రియ, తిరగాటి దుర్గరావు, కొమ్మజి దుర్గారావు, రేగుళ్ళ నాని, అనంతలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి

**రాజ్యాంగాన్ని సక్రమంగా పాటించకపోవడం వల్లే ఐఏఎస్, ఐపీఎస్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ..**

**రాజ్యాంగంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే సహకరిస్తా - అంబేద్కర్ వర్ధంతి సభలో డాక్టర్ అనుసూరి పద్మలత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాం గాన్ని రచించడంవల్లే భారతదేశం అగ్రరాజ్యంగా ఎదగబోతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యం లో శుక్రవారం నివాళి కార్యక్ర మం నిర్వహించారు. డాక్టర్ అను సూరి పద్మలత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ అంటే రాజ్యాంగం, రాజ్యాంగం అంటే అంబేద్కర్.. ఒకప్పుడు 20 శాతం మాత్రమే ఉన్నత చదువులు, ఉద్యోగ, వ్యాపారులు చేసేవారని, అంబేద్కర్ రాజ్యాంగ రచన తర్వాత సామాన్య ప్రజలు కూడా ఉన్నత చదువులు, వ్యాపార ఉద్యోగాలు చేస్తు న్నారు. ఇది మనదేశ పురోభివృద్ధికి నిదర్శ నమన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని బైబిల్, ఖురాన్, భగవద్గీతలా తీసుకుని ప్రతి ఒక్కరూ తెలుసుకోవడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అన్నారు. కొంతమంది ఐఏఎస్, ఐపీఎస్ లు రాజ్యాంగాన్ని పాటించకపోవడం వల్లే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని సరిగా చదివితే మంచి పౌరులుగా మారవచ్చని డాక్టర్ అనుసూరి పద్మలత సూచించారు. ఈ కార్యక్రమం నిర్వా హకులు రాజ్యాంగం మీద శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తే తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు తాళ్ళూరి బాబూ రాజేంద్ర ప్రసాద్, ఎల్.వి.ప్రసాద్, కోరు కొండ చిరంజీవి, దారా ఏసురత్నం, తా ళ్ళూరి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో అందరికి సమాన హక్కు కల్పించారు

- దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- కూటమి ప్రభుత్వ అణచివేతలు..అక్రమ అరెస్టు లకు భయపడం..
- దుర్మార్గ పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారు
- అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జక్కంపూడి రాజా,డాక్టర్ గూడూరి ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నాడు జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తే, నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నారని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజక వర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం స్థానిక తిలక్ రోడ్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజమహేంద్రవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయాలు ఆలోచన విధానాలు భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశకంగా ఉంటాయన్నారు. నేడు రాష్ట్రంలో అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయకుండా విస్మరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారమిస్తే ప్రజల ఆశయాలు, నమ్మకాన్ని అణగ ద్రొకుతున్నారన్నారు. వేలాది మంది మీద అక్రమ కేసులు బనాయించి భౌతిక దాడులకు పాల్పడుతు న్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అను గుణంగా పాలన చేయకపోతే ప్రజలు తిరుగుబాటు చేసి కూటమి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడతారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా పాలన చేసిందని అన్నారు. విజయవాడ నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత దేశానికి గొప్ప రాజ్యాంగం అందించాలని కొనియాడారు. రాజ్యాంగంలో అందరికి సమాన హక్కు కల్పించారని పేర్కొన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు మజ్జి అప్పారావు, వాకచర్ల కృష్ణప్రసాద్, నాయకులు ఆరిఫ్, గేడి అన్నపూర్ణ, రాజు, బిల్డర్ చిన్న, వంకాయల సత్తి బాబు, రెగుళ్ల బాల శ్రీధర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటరీలకు పని ఒత్తిడి తగ్గించండి మహాప్రభు

### - పని ఒత్తిడితో తీవ్ర మనోవేదన



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
గ్రామ సచివాలయాల్లో సెక్రటరీలకు పేరుకే పెత్తనం తప్ప, వివిధశాఖల తోటి ఉద్యో గులతో సక్రమంగా పని చేయించలేకపోతున్నామని దీంతో తమకు పనిఒత్తిడి ఎక్కువై అనారోగ్యానికి గురవుతూన్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కోరుకొండ ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ కు తాము వేళపాళ లేని తీవ్ర పనిఒత్తిడితో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారని, తమకు పని ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు సెక్రటరీలు మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో సుమారు పదిశాఖలలో తోటి ఉద్యోగులు పనిచేస్తున్నారని అయితే తాము వారికి జీతాలు ఇవ్వడానికి తప్ప, ప్రభుత్వ సేవలకు వారిని ఉపయోగించుకోవడానికి ఏ అధికారం లేకపో వడం, ఆయాశాఖల ఉద్యోగులు తమ మం డలఅధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తు న్నామని చెప్పుతూ తమ ఆధ్వర్యంలో జరు గు తున్న ప్రభుత్వ సర్వేలకు సహకరించ కపోవడంతో తమకు మరింత పని భారం పెరుగుతుందని దీంతో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రభుత్వం సర్వేలు పూర్తి చేయడానికి తగిన సమయం ఇవ్వకపోవడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా అందుబాటులోకి రాక పోవడంతో, ప్రజలు తమ ఇళ్లవద్ద అందు బాటులో లేకపోవడంతో తమకు పని ఒత్తిడి పెరిగి, చాలామంది అనారోగ్యానికి గురవుతు న్నామన్నారు ప్రభుత్వ ఉన్నతాధికారులు తమ పరిస్థితులను అవగతం చేసుకొని ప్రభుత్వ పనులకు సమయాన్ని పెంచి, పని ఒత్తిడిని తగ్గిం చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- **ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం దంపతులచే నిర్వహణ**
- **ఘనంగా ప్రారంభమైన సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాలు..**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత నాగ బంధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మ హోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ షష్టి మహో త్స వంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 6.30 నిమిషాలకు ఆల య వంశపారంపర్య ధర్మకర్త ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, పద్మి నికుమారి దంపతులచే స్వామివారి కల్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా ప్రారంభమైంది. వేద పండితులు వేద మం త్రాలతో శాస్త్రక్తంగా ఇసుకపల్లి దంపతులచే కళ్యాణ మహో త్సవాన్ని జరిపించారు. ఆలయ ప్రాంగణం వేదమం త్రాలతో మార్మోగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి వేద పండితుల ఆశీర్వచనం పొందారు. భక్తులు రాకతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతి ఏటా ఈ ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి మహో త్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా ఈ కళ్యాణ క్రతువులో భాగస్వాము లయ్యారు. వేద పండితులు సుబ్రమణ్యేశ్వర స్వామి వారి విశిష్ట తను, కళ్యాణ మహోత్సవ వివరాలను భక్తులకు వివరించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో షష్టి మహోత్సవాల నిర్వ హణకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన మిప్పించారు. ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం గురుస్వామి 39వ సంవత్సరం శబరిమల యాత్రకు వెళుతున్న సందర్భంగా శని వారం రాత్రి ఆలయం వద్ద పెద్ద ఎత్తు న అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవం నిర్వ హించనున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- **హక్కులను పరిరక్షించుకుందాం**
- **ఉల్లం రవి,గార అప్పారావు పిలుపు**
- **ఉడుగుల కొండబాబు, బొమ్మ దేవి మురళి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేస్తూ, హక్కుల పరిరక్షించుకోవాలని ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు ఉల్లం రవి, మాల మహానాడు స్టేట్ సెక్రటరీ గార అప్పారావు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక జాంపేటలో శుక్రవారం ఉడుగుల కొండబాబు, బొమ్మ దేవి మురళి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉల్లం రవి, గార అప్పారావు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ నాయకులు వల్లూరి రాజేష్ బెల్లం నా భాస్కర్ రావు కర్రి పోతూ అచ్చు బాబు పిల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉల్లం రవి, గార అప్పారావు మాట్లాడుతూ... స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం డా బి ఆర్ అంబేద్కర్ పనిచేశారని, రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆనాడు అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి నోచు కుంటు న్నారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, రాజకీయ నేతగా, స్వతంత్ర భారత తొలి న్యాయ మంత్రిగా, మేధావిగా అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. తద్వారా మన హక్కుల పరిరక్షించుకోవాల ని వారు పిలుపు నిచ్చారు.



వెదురుపాకలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

**వెదురుపాక, విశ్వం వాయిస్ న్యూస్:** డా"బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వెదురుపాకలో శ్రీ పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి మహోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవం పాల్గొన్ని, స్వామి వార్లను దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వెదురుపాక గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్' ఏర్పాటు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దర్యాప్తు బృందం 'సిట్'ను ఏర్పాటు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించారు.. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్, గోవిందరావు, డీఎస్పీలు బాలసుందర్‌రావు, రత్తయ్యలను నియమించారు. ప్రతి 15 రోజులకోసారి కేసు పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ప్రభుత్వం.. సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు అప్పగించింది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో 13 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి..





## రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు అంబేద్కర్

### - అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన దళిత నాయకులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని దళిత నాయకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిన మల్లికార్జున నగర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు,వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. మర్రి బాబ్జి మాట్లాడుతూ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన నిరంతర జ్ఞాన జ్యోతి అంబేద్కర్ అన్నారు.రాచపల్లి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దియ్యన ఠాగూర్,కె. సుధాకర్,మూర్తి, మెరుపు శ్రీను,ఎర్రంశెట్టి డేవిడ్, వై. రాజారావు తదితరులు పాల్గొన్నారు

## నిరాశ్రయులకు రగ్గులు పంపిణీ చేసిన స్వర్ణాంధ్ర



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శీతాకాలంలో రోడ్డు పక్కనే పడుకునే నిరాశ్రయులకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ చలి నుంచి రక్షణ కోసం రగ్గులు పంపిణీ చేసింది. శుక్రవారం సాయంత్రం స్థానిక కంబలచెరువు జంక్షన్ నుండి గోకవరం బస్టాండ్, మున్సిపల్ ఆఫీస్, పుష్కర్ ఘాట్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిరాశ్రయుల కు సుమారు 300 మందికి రగ్గులు పంపిణీ చేసినట్లు స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవకులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రాంబాబు అన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ప్రతి ఏటా శీతాకాలంలో నిరాశ్రయులకు ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాం బాబు తెలిపారు.ఆర్థిక సమస్యల తోనూ, సరైన ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరక్క, రాజమండ్రి నగరంలో సుమారు 500 పైబడి నిరాశ్రయులు వివిధ ప్రాం తాలలో బస్సు షెల్టర్ కింద కట్టేసిన షాపులు ముందు కొద్ది మంది ప్లాట్ఫారం మీద సేదదీరుతున్నారని వారిని ఆదుకోవడం మానవతాల దృక్పథంతో కూడుకున్నదని రాంబాబు అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా ఉచిత మొబైల్ అన్నదాన సేవ ద్వారా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 500 మందికి ప్రభుత్వాసుపత్రి, పుష్కర్ ఘాట్ వద్ద ఉచిత అన్నదానాన్ని పంపిణీ చేస్తున్నట్టు రాంబాబు తెలిపారు.స్వర్ణాంధ్ర సేవలకు సహకరిస్తున్న నగర ప్రజానీకానికి దాతలకు రాంబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ వై హరికృష్ణ ,జి కొండలరావు,పి హరి ప్రసాద్, జి.మీరా కుమారి, పి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని వినతి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** హైదరాబాద్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియ మించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజ మూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా కల్పిస్తూ భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా అన్నారు. జగ్గయ్యపేట మండలం, తక్కెళ్లపాడు గ్రామ సచివాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



తదితరులతో కలిసి ఆర్‌పీ సిసోడియా రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. సదస్సులో తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) చట్టం-2024ను ప్రవేశపెట్టాం.. దీనికి కొనసాగింపుగా జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. ప్రతి కుటుంబానికీ భూమి అనేది ఒక భరోసా.. అయితే గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పు, రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టింది.. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తలపెట్టాం.. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు.. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనేది మా ఉద్దేశం అంటూ ముఖ్య మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం సదస్సు వద్ద ఏర్పాటుచేసిన ధ్రువీకరణ పత్రాల మంజూరు, గ్రామ రికార్డుల ప్రత్యేక కౌంటర్లను సిసోడియా పరిశీలించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ గతంలో ఏటా రెవెన్యూ సదస్సులు జరిగేవని..

> ప్రభుత్వమే ప్రజలవద్దకెళ్లి సమస్యలకు సత్వర పరిష్కారం
> తక్షణమే పరిష్కారం కాని సమస్యలనూ ప్రత్యేక ప్రణాళిక
> నిబద్ధతతో సేవలందిస్తేనే ప్రజలకు అధికారులపై గౌరవం
> రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా

గుర్తున్నంతవరకు 2017లో చివరిసారిగా సదస్సు జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఎప్పటినుంచో ఈ సదస్సులు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నా విజయవాడ వరదలు వంటి కారణాల వల్ల కొంత జాప్యం జరిగిందని.. ఇప్పుడు ఆయన ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి అనేది ముఖ్యమైన వనరు.. దాదాపు 60 శాతం మంది భూ సాగు ఆధారంగా జీవిస్తున్నారు.. మిగిలిన 40 శాతం మందీ ఏదో ఒకవిధంగా భూమితో అనుసంధానమై ఉన్నారన్నారు. వివిధ కారణాలతో గత కొన్నేళ్లుగా భూ సమస్యలు పెరుగుతూ వస్తున్నాయని.. పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీల్లో 40 శాతం అవే ఉంటున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లి సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిం చడం జరుగు తోందన్నారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం కాకపోవచ్చు.. అయినా ప్రత్యేక ప్రణాళికతో వాటి పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలపైనా ప్రజాభిప్రా యాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. సమష్టిగా సమస్యను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన పిటిషన్‌పై అధికారులు ఏరోజు క్షేత్రస్థాయిలో సందర్శిస్తారనే విషయాన్ని కూడా వెంటనే తెలియ జేయడం జరుగుతుందని వివరించారు. అధికారులు, సిబ్బందిపై గౌరవం పెరిగేలా ప్రజలకు సేవలం దించాలని సిసోడియా సూచించారు.

**భూ సమస్యలకు చరమగీతంతో సమాజం బాగుపడుతుంది: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

భూ సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టడం ద్వారా గ్రామం బాగుపడుతుంది.. సమాజం బాగుపడుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చిన్న సమస్య అయినా పరిష్కరించకుండా వదిలేస్తే అది పెద్దగా మారి... సామాజిక సమస్యగా తరతరాలను వెంటాడుతుందని పేర్కొన్నారు. పిటిషన్లను ఆర్‌టీజీఎస్ గ్రీవెన్స్ పోర్టల్‌లో



ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండోలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. విస్తీర్ణంలో వ్యత్యాసం, మ్యుటేషన్, కోర్టుకేసులు.. ఇలా వివిధ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో భూ సమస్యలకు స్వస్తిపలికి గ్రామాలను భూ వివాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

భూ సమస్యల పరిష్కారానికి మంచి వేదిక: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు అనేవి గొప్ప వేదిక అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందని, అదేవిధంగా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్-2024ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఒక సర్వే నంబరులోని పదెకరాల్లో ఎకరం భూమి ఎండోమెంట్ ల్యాండ్ అయితే మొత్తం పదెకరాలను 22ఏలో పెట్టడం వంటి సమస్యలు దృష్టికి వచ్చాయని ఇలాంటి సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం లభించనుందని తెలిపారు. ఇనాం భూములు, సీలింగ్ భూములు తదితరాలకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం కానున్నాయని శాసనసభ్యులు వివరించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాల కృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి జి.ఉమామహేశ్వరరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో

## కిలేడీ హోంగార్డు



**వేములవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** వేములవాడకు చెందిన లేడీ హోంగార్డు వద్ల అనూష బ్లాక్ మెయిల్ దందాలు భర్త ఆరోగ్యం బాగలేదంటూ, డబ్బున్న బడా బాబులను టార్గెట్ చేస్తూ లక్షల్లో డిమాండ్. రిటైర్డ్ ఏఈ ద్వారకా శేఖర్ దగ్గర రూ.3,50,000 అప్పుగా తీసుకొని, తిరిగి అడిగితే పెళ్లి చేసుకున్నట్లు మార్ఫింగ్ ఫోటోలు సృష్టించి బ్లాక్ మెయిల్ చేసిన అనూష మరోసారి 5 లక్షలు ఇవ్వాలని బ్లాక్ మెయిల్.. పరువు కోసం చెల్లించిన శేఖర్ మళ్ళీ 3 లక్షలు డిమాండ్ చేయటంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన శేఖర్ మార్ఫింగ్ ఫోటోలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు విచారణలో వెల్లడి.. అనూషను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు.

## తుర స్పా సెంటర్ పై పోలీసుల దాడి



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** లక్ష్మీపురంలోని తుర స్పా సెంటర్ పై పోలీసుల దాడి గతంలో ఔరా ఈ స్పా సెంటర్ కు పేరు వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడి చేసిన పోలీసులు. అదనపు ఎస్పీ సుప్రజ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీలు. పలవురు అమ్మాయిలు, అబ్బాయిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. స్పా లోపల ఏర్పాట్లు చూసి ఆశ్చర్యపోయిన పోలీసులు.

## రూ.3.5 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

### గుంటూరు జిల్లా ఎస్పీ పి.సతీష్ కుమార్



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రూ.3.5 కోట్లు ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నామని ఇద్దరిని అరెస్టు చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ పి.సతీష్ కుమార్ వెల్లడించారు. తమిళనాడు నుండి పశ్చిమ బెంగాల్ కు అక్రమంగా తరలిస్తున్న 4.5 కోట్ల రూపాయలు విలువ చేసి 1201 కేజీల బరువు గల 49 ఎర్రచందనం దుంగలను ఏ4 పేపర్ బండిల్ మధ్యలో పెట్టి లారీలో తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు మంగళగిరి నగర సమీపంలోని కాజా టోల్ గేట్ వద్ద తనిఖీ చేసి స్వాధీనపరుచుకున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మంగళగిరి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా చేస్తున్న లారీ డ్రైవర్ తమిళనాడు రాష్ట్రం చెందిన సారతి కన్నన్, జోరు ప్రవీణ్ ను గురువారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి దీనికి ఎ2వరు ఉన్నారు అనే కోణం నుండి దర్యాప్తు చేస్తున్నామని సతీష్ కుమార్ వెల్లడించారు. అదేవిధంగా తమిళనాడు నుండి అస్సాం గౌహతి పశ్చిమ బెంగాల్లోని సిరుగురి మీదుగా ఎర్రచందనం అక్రమ రవాణా చేసేందుకు వేరే మార్గం ద్వారా అయితే కష్టంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ మీదుగా తరలించేందుకు ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ దుంగలను ప్లాన్ చేసుకొని రకరకాల పద్ధతులతో వీటిని తరలిస్తారన్నారు. గంజాయిపై అధికంగా ఫోకస్ పెట్టామని గతంతో పోల్చుకుంటే కొంతమేర తగ్గిందని, గంజాయి మత్తుపదార్థాలను క్రయ విక్రయాలు జరిపే వారిపై అధికంగా కేసులు నమోదు చేశామన్నారు.

అదేవిధంగా గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారి తల్లిదం డ్రులతో కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న నిందితులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కోర్టు ముందు హాజరు పరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏ ఎస్పీ రవి కుమార్, డి.ఎస్.పి భార్గవి, నార్త్ డిఎస్పి మురళీకఅష్ణ, మంగళగిరి రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, పట్టణ సీఐ డి వినోద్ కుమార్, రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, సిబ్బంది, ఏ ఎస్ ఐ పి శ్రీనివాసరావు టి బీమా శంకరరావు, బి రమేష్ బాబు, కే రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ డి శ్యామ్ కుమార్, బి రామలింగేశ్వరరావు, కాని స్టేబుల్ గణేష్ బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.



మత్తెక్కించే అందాల షోతో మాయ చేస్తుంది నేహా మాలిక్. వయసు పెరుగుతున్నా అందాల వడ్డింపులో ఈ భామ ఏ మాత్రం తగ్గడం లేదు. ఫొటో సూట్‌లో సోకులన్నీ ప్రదర్శించేస్తూ చిత్తు చేస్తుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ హాట్ డోస్‌కు నెటిజన్లు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. స్టన్నింగ్ లుక్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది నేహా మాలిక్ రోజు రోజుకు గ్లామర్ డోస్ మరింత పెంచేస్తూ రచ్చ చేస్తుంది. హిందీ , పంజాబీ చిత్ర పరిశ్రమల్లో తన అందం, అభినయం, ఆత్మవిశ్వాసంతో ప్రత్యేక గుర్తింపును

# నేహా మాలిక్ అందాల హొయలు

పొందింది. ఉత్తర భారతదేశానికి చెందిన నేహా, బాలీవుడ్‌తో పాటు పలు మ్యూజిక్ వీడియోల్లో నటించి మెప్పించింది. . "సఖియాన్" వంటి పాటలలో ఆమె చేసిన పని ఎంతో ప్రజాదరణ పొందింది. హిందీ సినిమాల్లో కూడా ఆమె నటన అద్భుతంగా ఉండి విమర్శకుల ప్రశంసలు పొందింది. నేహా మాలిక్ సోషల్ మీడియా వేదికలపై భారీ ఫాలోయింగ్ కలిగి ఉంది ఆమె తన గ్లామరస్ ఫోటోలు, ఫిట్‌నెస్ రీల్స్, ప్రయాణానికి సంబంధించిన పోస్టులతో అనేకమందిని ఆకర్షిస్తుంది. సోషల్ మీడియాలో ఆమెకున్న క్రేజ్ ఆమెకు బ్రాండ్ ఎండోర్స్‌మెంట్‌లో కూడా సహాయపడింది. గ్లామరస్ లుక్స్, ఫిట్‌నెస్ నియమాలు ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. బాలీవుడ్‌లో ఎన్నో సినిమాల్లో నటించిన నేహా, జిందారి, సికిందర్ 2, హీర్ అం హీరో, యార్ బెల్లి వంటి చిత్రాలలో నటించింది. ముఖ్యంగా "దూప్ మే న చల్ సాంగ్"తో ఫుల్ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.

# దిల్ రాజు 'గేమ్' ప్లాన్ ఎలా ఉంటుందో?



పెద్ద హీరోల సినిమాలు విడుదల సమయంలో బెనిఫిట్ షోలు, మిడ్ నైట్ షోలు, ఎర్లీ మార్నింగ్ షోలు అంటూ టాలీవుడ్‌లో సందడి కనిపిస్తూ ఉంటుంది. హైదరాబాద్‌లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్, కూకట్‌పల్లి ఏరియాలలో ఎక్కువగా స్పెషల్ షోలు వేస్తుంటారు. ఇప్పుడు "పుష్ప 2" చిత్రానికి అందనలు షోలు వేసుకోడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడంతో, ఒక రోజు ముందే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ప్రీమియర్ షోలు వేశారు. ఇందులో భాగంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం ఇండస్ట్రీలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘనటను సీరియస్‌గా తీసుకున్న తెలంగాణా ప్రభుత్వం బెనిఫిట్ షోలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తాజాగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ ఘటనపై స్పందిస్తూ.. ఇక నుంచి రాష్ట్రంలో బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇవ్వమంటూ సంచలన ప్రకటన చేశారు. దీంతో త్వరలో విడుదల కాబోయే పెద్ద సినిమాల పరిస్థితి ఏంటనేది టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఈరోజుల్లో భారీ బడ్జెట్ చిత్రాల ఓపెనింగ్స్‌కి స్పెషల్ షోలు చాలా కీలకం. ఈ మధ్య కాలంలో మేకర్స్ బెనిఫిట్ షోల ద్వారా మంచి రెవెన్యూ రాబడుతున్నారు. స్టార్ హీరోల సినిమాలు ఓపెనింగ్ డే రికార్డులు సృష్టించాలి అంటే ప్రీమియర్‌లు, బెనిఫిట్ షోలు, ఎర్లీ మార్నింగ్ షోలు ఉండాలి. కానీ ఇకపై వాటికి నైజాంలో అనుమతులు ఇవ్వకపోతే నిర్మాతలకు ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 'పుష్ప 2: ది రూల్' తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చే పెద్ద సినిమా 'గేమ్ ఛేంజర్". రామ్ చరణ్ నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన విడుదల కానుంది. దీంతో పాటుగా బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు కూడా రెండేసి రోజుల గ్యాప్ లో థియేటర్లలోకి రాబోతున్నాయి. ఈ మూడు చిత్రాలతోనూ దిల్ రాజు సంబంధం కలిగి ఉన్నారు. రెండు ఆయన సొంత ప్రొడక్షన్ లో రూపొందే సినిమాలైతే, మరొకటి ఆయన డిస్ట్రిబ్యూషన్ లో రిలీజ్ కాబోతున్న సినిమా. కాబట్టి ఆయనకు ఈ సంక్రాంతి చాలా కీలకం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నుంచి రాబోతున్న మైలురాయి 50వ సినిమా 'గేమ్ చేంజర్'. అందుకే దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా తీసుకొని బడ్జెట్ కు ఏమాత్రం వెనకాడకుండా నిర్మించారు.

# ప్రశాంత్ వర్మకి మరో కొత్త టెన్షన్

'అ!' మూవీతో దర్శకుడిగా కెరియర్ మొదలుపెట్టిన ప్రశాంత్ వర్మ ఈ ఏడాది 'హనుమాన్' చిత్రంతో పాన్ ఇండియా డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఈ సినిమా 300 కోట్లకి పైగా కలెక్షన్స్ ని సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్' మూవీ స్టార్ట్ చేస్తానని ప్రకటించారు. అయితే హీరో దొరక్క కొద్ది రోజులు అది వాయిదా పడింది. ఎట్టకేలకు రిషబ్ శెట్టి లీడ్ రోల్ లో 'జై హనుమాన్' మూవీని ప్రశాంత్ వర్మ కన్ఫర్మ్ చేశారు. అలాగే బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ తో ఓ సూపర్ హీరో మూవీ ఎనౌన్స్ చేశారు. ఈ సినిమాని అఫీషియల్ గా లాంచ్ చేస్తారనే సమయానికి క్యాన్సిల్ అయ్యిందనే న్యూస్ బయటకి వచ్చింది. క్రియేటివ్ డిఫరెన్స్ వలన ఈ ప్రాజెక్ట్ ఆగిపోయినట్లు రణవీర్ సింగ్ క్లారిటీ ఇచ్చారు. ఇక 'జై హనుమాన్' సినిమా బడ్జెట్ పెరగడంతో 'హనుమాన్'ని నిర్మించిన ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ ఈ ప్రాజెక్ట్ వదిలేసుకుంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మించేందుకు ముందుకొచ్చారు. మరోవైపు నందమూరి బాలకృష్ణ నటవారసుడు మోక్షజ్ఞని హీరోగా పరిచయం చేసే ఛాన్స్ ని ప్రశాంత్ వర్మ అందుకున్నారు. ప్రశాంత్ వర్మ



సినిమాటిక్ యూనివర్స్ లో సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే ఈ మూవీ ఉండబోతోందని ప్రకటించారు. మోక్షజ్ఞ కూడా ఈ సినిమా కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యి ఫిజికల్ అండ్ మెంటల్ గా సిద్ధం అయ్యాడు. ఇక డిసెంబర్ 5న మూవీ షూటింగ్ మొదలవుతుందనే సమయానికి ప్రాజెక్ట్ వాయిదా పడినట్లు న్యూస్ బయటకొచ్చింది. మోక్షజ్ఞ ఆరోగ్యం బాగోలేకపోవడంతో సినిమా వాయిదా వేశామని, త్వరలో షూటింగ్ స్టార్ట్ చేస్తామని బాలయ్య క్లారిటీ ఇచ్చారు. అయితే ఎందుకనో ఈ ప్రాజెక్ట్ మీద ఇండస్ట్రీ అనుమాన స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రశాంత్ వర్మ, మోక్షజ్ఞ క్రియేటివ్ డిఫరెన్స్ వలన సినిమా హోల్డ్‌లో పడిందని అనుకుంటున్నారు. ఈ ప్రాజెక్ట్ కానీ క్యాన్సిల్ అయితే అది కచ్చితంగా ప్రశాంత్ వర్మ ఇమేజ్‌కి దెబ్బ అవుతుందనే మాట వినిపిస్తోంది. రణవీర్ సింగ్ లాంటి స్టార్‌తో ఒక ప్రాజెక్ట్ ఇప్పటికే క్యాన్సిల్ అయ్యింది. ఇప్పుడు బాలయ్య కొడుకుతో సినిమా వాయిదా పడిందనే మాట నిజం అయితే ఒకే. క్యాన్సిల్ అయితే మాత్రం ప్రశాంత్ వర్మకి కొంత ప్రతికూల వాతావరణం ఎదురయ్యే అవకాశం ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ పై అఫీషియల్ ప్రకటన వచ్చే వరకు ప్రశాంత్ వర్మకి మెంటల్ టెన్షన్ తప్పదని సినీ విశ్లేషకులు అంటున్నారు.

## క్రీడా వాయిస్

## క్రికెట్‌లో అరుదైన సంఘటన..!



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు మరింత రసవత్తరంగా మారింది. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వర్సెస్ ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వర్సెస్ శ్రీలంక రెండో టెస్టు మ్యాచ్‌లు జరగనుండటం తో డబ్ల్యూటీసీ టైటిల్ పోరు సమీకరణాలు తలకిందులయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇవాళ క్రికెట్‌లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. కేఎల్ రాహుల్, కేన్ విలియమ్సన్ ఒకే తరహాలో ఔటయ్యారు. ఈ ఇద్దరు ఔటవ్వడంలో సారూప్యత లేనప్పటికీ, లైఫ్ లభించడంలో, ఔటైన స్కోరు ఒకే రీతిలో ఉండటం గమనార్హం. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా వచ్చాడు. అయితే బొలాండ్ వేసిన మొదటి బంతికి ఔట్ అని భావించి రాహుల్ పెవిలియన్ బాటపట్టాడు. కానీ అది నోబాల్ కావడంతో తిరిగి క్రీజులోకి వచ్చాడు.వాస్తవానికి కూడా అది ఔట్ కాదు, కానీ ఎడ్జ్ తీసుకుందని భావించి రాహుల్ మైదానాన్ని వీడటానికి సిద్ధమయ్యాడు. కానీ నోబాల్ కావడంతో అంపైర్ నుంచి పిలుపు వచ్చింది. అనంతరం బ్యాటింగ్ కొనసాగించిన కేఎల్ రాహుల్ 37 పరుగుల వద్ద ఔటయ్యాడు. మరోవైపు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్‌కు కూడా ఇలాంటి అనుభవం ఎదురైంది. బ్రైడన్ కార్స్ వేసిన మొదట బంతికి కేన్ విలియమ్సన్ ఔటయ్యాడు. కేన్ మామను కార్స్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కానీ అది నో బాల్ కావడంతో బతికిపోయాడు. తిరిగి బ్యాటింగ్‌ను కొనసాగించిన విలియమ్సన్ కూడా సరిగ్గా 37 పరుగులే చేసి ఔటయ్యాడు. దీంతో ఒకే రోజు ఒకే తరహాలో ఇద్దరు బ్యాటర్లు ఔటై.. నాటౌట్‌గా మిగిలి, తిరిగి ఒకే స్కోరు వద్ద పెవిలియన్‌కు చేరారు. ఇది క్రికెట్‌లో అరుదైన సంఘటన అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, తొలి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 86 పరుగులు చేసింది. కివీస్ 194 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 280 పరుగులు చేసింది.

# 13 ఏళ్ల కుర్రాడి విధ్వంసం.. ఫైనల్ చేరిన భారత్ !

అండర్ 19 ఆసియా కప్ 2024 టోర్నీ భారత యువ జట్టు ఫైనల్ చేరింది. శ్రీలంక అండర్ 19 జట్టుతో శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత అండర్ 19 జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా యువ సెన్సేషన్, 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(36 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలోలాక్విన్ అబేసింఘే(110 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శారుజన్ షణ్ముగనాథన్(78 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ(3/34) మూడు వికెట్లు తీయగా.. కిరణ్, ఆయుష్ మాత్రే రెండేసి వికెట్లు పడగొట్టారు. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్‌కు చెరో వికెట్ దక్కింది.అనంతరం భారత అండర్ 19 జట్టు 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు 175 పరుగులు చేసి 170 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(28 బంతుల్లో 7 ఫోర్లతో 34) రాణించాడు. కెప్టెన్ మహమ్మద్ అమాన్(26 బంతుల్లో 2 ఫోర్లతో 25 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. శ్రీలంక బౌలర్లలో విహాస్, విరన్, ప్రవీణ్ తలో వికెట్ తీసారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి 5 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన



ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. యూఏఈతో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు. రాజస్థాన్ రాయల్స్ ఈ చోటా సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# తొలి బంతికే వికెట్.. నిప్పులు చెరిగిన స్టార్క్



అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌కు శుభారంభం దక్కలేదు. తొలి బంతికే వికెట్ కోల్పోయింది. మిచెల్ స్టార్క్ వేసిన చక్కని బంతికి టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ వికెట్ల ముందు దొరికిపోయాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో వచ్చిన బంతి 3.3 డిగ్రీలు స్వింగ్ అయ్యింది. ఈ క్రమంలో బంతిని ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించిన జైస్వాల్‌కు నిరాశే మిగిలింది. బ్యాటుకు కనెక్ట్ కాకపోవడంతో ప్యాడ్లకు తాకింది. ఆస్ట్రేలియా ప్లేయర్లు ఔట్ అంటూ అపీల్ చేయగా.. అంపైర్ వేలు పైకెత్తాడు. మరో ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో కలిసి జైస్వాల్ రివ్యూకి వెళ్లాలా వద్దా అనే సలహా కోరాడు. సమీక్షలో లాభం ఉండదని రాహుల్ చెప్పడంతో జైస్వాల్ పెవిలియన్ బాట పట్టాడు. దీంతో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఖాతా తెరవకముందే వికెట్ కోల్పోయింది. అయితే మిచెల్ స్టార్క్ చాలా ఆవేశంగా సంబరాలు చేసుకున్నాడు. ఇటీవల కాలంలో స్టార్క్ దూకుడుగా సెలబ్రేషన్స్ చేయడం ఇదే.తొలి టెస్టులో మిచెల్ స్టార్క్ వర్సెస్ యశస్వీ జైస్వాల్ మధ్య జరిగిన ఫైట్ దీనికి కారణం. హర్షిత్ రాణాను స్టార్క్ కవ్వించగా.. దానికి బదులుగా స్టార్క్‌ను జైస్వాల్ స్లెడ్జ్ చేశాడు. స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీలు బాది... చాలా స్లోగా బౌలింగ్ వేస్తున్నావని స్టార్క్‌తో జైస్వాల్ అన్న మాటలు వైరల్‌గా మారాయి. దీనికి ప్రతీకారంగా ఇప్పుడు స్టార్క్ అగ్రెసివ్ సెలబ్రేషన్స్ చేశాడు. భారత్: కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా.ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖవాజా, మెక్‌స్వీనే, లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ.

# కోహ్లి కొంపముంచిన అలసత్వం..



అడిలైడ్ వేదికగా జరుగుతున్న డే/నైట్ టెస్టు మొదటి రోజు తొలి సెషన్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయించింది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే టీమిండియాను దెబ్బకొట్టింది. యశస్వీ జైస్వాల్‌ను మిచెల్ స్టార్క్ తొలి బంతికే వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ (37బీ 64 బంతుల్లో, 6 ఫోర్లు)– శుభ్‌మన్ గిల్ (31బీ 51 బంతుల్లో, 5 ఫోర్లు) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు.రెండో వికెట్‌కు రాహుల్–గిల్ 69 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే 69/1తో ఉన్న టీమిండియా టీ విరామానికి 81 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. గిల్‌ను బొలాండ్ ఔట్ చేశాడు. కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లి (7బీ 8 బంతుల్లో, 1 ఫోర్)ని స్టార్క్ పెవిలియన్‌కు చేర్చాడు. అయితే రాహుల్–కోహ్లిని ఒకే రీతిలో ఔట్ చేశాడు. స్టార్క్ వేసిన బంతిని అంచనా వేయడంలో విఫలమై మెక్‌స్వీనె చేతికి చిక్కాడు. కాస్త ఎక్స్‌ట్రా బౌన్స్‌ను ఆడకుండా వదిలేయాని ఆలస్యంగా భావించి వెనుదిరిగాడు.విరాట్ కోహ్లి కూడా అదే రీతిలో ఔటయ్యాడు. బంతిని వదిలేయాలని ఆలస్యంగా భావించి స్లిప్‌లో ఉన్న స్టీవ్ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లోనూ కోహ్లి ఇదే తరహాలో ఔటయ్యాడు. హేజిల్‌వుడ్ వేసిన ఎక్స్‌ట్రా బౌన్స్‌ను వదిలేయాలని ఆఖర్లో భావించి స్లిప్‌లో దొరికిపోయాడు. తన అలసత్వంతో కోహ్లి వరుస టెస్టుల్లో వికెట్లు చేజార్చుకున్నాడు. కాగా, ప్రస్తుతం క్రీజులో రోహిత్ శర్మ, రిషభ్ పంత్ క్రీజులో ఉన్నారు. రెండో సెషన్‌లో ఈ సంధ్య సమయంలో గులాబీ బంతితో బ్యాటింగ్ సవాలుగా ఉంటుంది. దీనికి తోడుగా టీ విరామంలో చిన్నపాటి జల్లులు కురిశాయి. వాతావరణం మేఘావృతంగా ఉండటంతో ఆస్ట్రేలియా పేసర్లు మరింత రెచ్చిపోయే అవకాశం ఉంటుంది. అయిదు టెస్టులో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌లో భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com